# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

08.11.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 136 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




## 2026లో భారత్‌లో పర్యటిస్తా

- ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, నా మిత్రుడు
- వాణిజ్య సంబంధాలను పటిష్టం చేస్తా
- డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

4



## వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

- అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా
- స్ఫూర్తి నింపిన వందేమాతరం
- వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ

2

# ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

### విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా

- బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా
- విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు
- ఫీజులు ఇష్టానుసారం పెంచి రియంబర్స్‌మెంట్‌పై ఒత్తిడి
- రాజకీయ పార్టీల ఉచ్చులో పడి బెదిరిస్తే ఊరుకునేది లేదు
- ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సీఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు



**హైదరాబాద్, నవంబరు 7:** ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీ భవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరిం చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్ మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం వెంటనే ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి.

మిగతా 2 లో



## జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినియోగం

- కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు.

02



## వీరు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు?

- సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌పై కమిషనర్ ఆగ్రహం

02



## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

- రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- బకాయిలు చెల్లించకుంటే చదువెలా సాగిస్తారు
- ప్రైవేట్ కాలేజీలకు మా మద్దతు కొనసాగిస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

02

## కిషన్ రెడ్డి, కేటీఆర్ బ్యాడ్ బ్రదర్స్!

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ కేటీఆర్ తెలంగాణ పాలిట బ్యాడ్ బ్రదర్స్ లా దాపురించారని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి బంధం కొనసాగుతుందని ఎద్దేవా చేశారు.

- ఇద్దరు కలిసి మెట్రో విస్తరణకు అడ్డంకులు
- హైదరాబాద్‌అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- పదేండ్లలో కేసీఆర్‌కిలో మీటర్‌మెట్రో విస్తరించారా?
- తెలంగాణకు బీజేపీ, బీఆర్ఎస్‌చేసింది శూన్యం
- సీఎం రేవంత్‌రెడ్డి హాట్‌కామెంట్స్

02





## కావేరీ ట్రావెల్స్ ఓనర్ వేమూరి వినోద్ అరెస్ట్

- బస్సు ప్రమాదం కేసులో కీలక పరిణామం

02

## ప్రైవేట్ కాలేజీల సమాఖ్యకు చుక్కెదురు

- సభకు అనుమతి ఇవ్వలేమన్న హైకోర్టు



02

## రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

- ఓటర్లను బెదిరించే ధోరణిలో ప్రసంగాలు
- ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఇవ్వమనడం దారుణం
- మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు

03



బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సీఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయం టున్నారని మండిపడ్డారు.

## నేటి నుంచి కాలేజీలు

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కుదిరిన సయోధ్య
- భట్టితో సమాఖ్య ప్రతినిధుల చర్చలు.. బంద్ విరమణ



**హైదరాబాద్, నవంబర్ 7:** తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై నెలకొన్న సంక్షోభానికి తెరపడింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు శుక్రవారం జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన యాజమాన్యాలు తమ సమ్మెను విరమించుకునేందుకు అంగీకరించాయి. దీంతో వేలాది మంది విద్యార్థులకు ఊరట లభించింది. అంగీకారం కుదరడంతో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు శనివారం తిరిగి తెరుచుకోనున్నాయి. శుక్రవారం సాయంత్రం కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమావేశమై, తమకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో సుమారు 1500 కోట్ల బకాయిలు

మిగతా 3 లో

## ఢిల్లీతోపాటు ముంబైలో సాంకేతిక సమస్య

- పలు విమానాల రాకపోకల్లో తీవ్ర అంతరాయం
- ప్రయాణికులను అప్రమత్తం చేసిన విమానయానశాఖ



02




# ప్రైవేట్ కాలేజీల సమాఖ్యకు చుక్కెదురు

## అధ్యాపక సభకు అనుమతి ఇవ్వలేమన్న హైకోర్టు

**హైదరాబాద్,నవంబరు 7:** ఉన్నత విద్యా సంస్థల సమాఖ్యకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించే అధ్యాపక సభకు అనుమతి నిరాకరించింది న్యాయస్థానం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఉన్నందున సెక్యూరిటీ ఇవ్వలేమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ క్రమంలో అధ్యాపక సభ అనుమతి కోసం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ పిటీషన్‌పై జస్టిస్ శ్రవణ్ కుమార్ విచారణ జరిపారు. అధ్యాపక సభకు ఎల్బీ స్టేడియం లేదా మరోచోట అయినా ఫర్లేదని అనుమతి ఇవ్వాలని సమాఖ్య లాయర్ కోరారు. అయితే, కాలేజీల బంద్‌ని రాష్ట్ర సర్కార్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది హైకోర్టు. ఈ సభకు అనుమతి ఇవ్వడానికి ఉన్న అభ్యంతరం ఏంటని న్యాయస్థానం ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పక్రియ ముగిసే వరకు హైదరాబాద్ సిటీలో భారీ సభకు అనుమతి ఇవ్వలేమని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో అధ్యాపక సభకు వారం రోజుల తర్వాత అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు?

## సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌పై కమిషనర్ ఆగ్రహం

**హైదరాబాద్, నవంబరు 7:** ప్రజాభిమానాన్ని వ్యాపారంగా మలచుకోవడం దారుణమని క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్‌లకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటూ వీరు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకున్నారని మండిపడ్డారు. ప్రేక్షకుల అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా అని అన్నారు. సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి.. వారి ప్రాణాలను తీయకండి అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్టు పెట్టారు.

# కావేరీ ట్రావెల్స్ ఓనర్ వినోద్ అరెస్ట్

**కర్నూలు, నవంబరు 7:** తెలుగు రాష్ట్రాల్లో పెను ప్రకంపనలు సృష్టించిన వేమూరి కావే రీ ట్రావెల్స్ బస్సు ప్రమాదం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్నూలు జిల్లాలో 19 మంది మృతికి కారణమైన ఈ ఘోర ప్రమాదానికి సంబంధించి వి. కావేరీ ట్రావెల్స్ యజమాని వేమూరి వినోద్ కుమా ర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో బస్సు డ్రైవర్ మిర్యాల లక్ష్మయ్యను ఎ1 నిందితుడిగా ఇప్పటికే అరెస్టు చేయగా, ట్రావెల్స్ యజమాని వినోద్ కుమార్‌ను ఎ2 నిందితుడిగా పోలీసులు చేర్చారు. ప్రయాణి కుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు జిల్లాలోని ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రావెల్స్ ఓనర్ వినోద్ కుమార్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు శుక్రవారం స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం కోర్టు వినోద్ కుమార్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. హైద రాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఈ బస్సు కర్నూలు జిల్లా, ఉలిందకొండ మండలం చిన్నటేకూరు క్రాస్ రోడ్డు వద్ద ఒక బైకును ఢీకొనడంతో మంటలు చెలరేగి ప్రమాదం జరి గింది. ఈ ఘటనలో 19 మంది సజీవ దహనమయ్యారు. పోలీసుల ఈఎఫ్ఐ కాపీ ప్రకారం డ్రైవర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు స్పష్టం చేశారు. డ్రైవర్‌తో పాటు ఓనర్‌పై ఉలిందకొండ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినియోగం

## కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు



**న్యూఢిల్లీ, నవంబరు 7:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ముఖ్యమంత్రితోపాటు ఆయన కేబినెట్ సహచరులు కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆ యన ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని.. ఈ నేపథ్యంలో కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఈ ఉపఎన్నికను నిర్వహించాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపా రు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో బీఆర్ఎస్ ఎంపీ లు కెఆర్ సురేష్ రెడ్డి, దామోదర్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ అగ్రనేతలు వ్యవహరిస్తున్న తీరును వారికి వివరించి.. ఫిర్యా దు చేశారు. అనంతరం విలేకర్లతో ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని.. దాంతో అక్కడ మహిళా అధికారులను నియమించాలని సీఈసీని కోరినట్లు తెలిపారు. అలా కాకుంటే దొంగ ఓట్లు వేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు.

# కిషన్ రెడ్డి, కేటీఆర్ బ్యాడ్ బ్రదర్స్!

- ఇద్దరు కలిసి మెట్రో విస్తరణకు అడ్డంకులు
- హైదరాబాద్‌అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- పదేండ్లలో కేసీఆర్‌కిలో మీటర్ మెట్రో విస్తరించారా?
- తెలంగాణకు బీజేపీ, బీఆర్ఎస్ చేసింది శూన్యం
- సీఎం రేవంత్‌రెడ్డి హాట్‌కామెంట్స్



**హైదరాబాద్, నవంబర్7:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆ రెస్ కేటీఆర్ తెలంగాణ పాలిట బ్యాడ్ బ్రదర్స్ లా దాపురించారని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి బంధం కొనసాగు తుందని ఎద్దేవా చేశారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ కేటీఆర్ లపై తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఒకటే సూచన చేయదలచుకున్నట్లు తెలిపారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్లు రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందన్నారు. 2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో బీఆరెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉ ందని గుర్తు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభివృద్ధిని పోల్చి చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్, మెట్రో, నాలెడ్జ్ సెంటర్స్, ఐటీ, ఫార్మా ఇలా%ొ% అన్ని రంగాల అభివృద్ధికి కాంగ్రెస్ బీజం వేసిందని గుర్తు చేశారు. ఐటీఐఆర్ హైదరాబాద్ రాకుండా చేసింది బీఆర్ఎస్ లు, బీజేపీ కాదా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ తీసు కున్న ప్రణాళికలతోనే హైదరాబాద్ ఆదాయం పెరిగిందన్నారు. వరదల్లో హైదరాబాద్ మునిగిపోతే కిషన్ రెడ్డి కేంద్రం నుంచి చిల్లిగవ్వ తీసుకురాలేదన్నారు. సచివాలయంలో ఆలయం కూల్చేస్తే కిషన్ రెడ్డి స్పందించలేదన్నారు. కాళేశ్వరం కట్టి లక్ష కోట్లు గోదావరి పాలు చేశారన్నారు. ప్రగతి భవన్ కేసీఆర్ కు, ఆయన కుటుంబానికి మాత్రమే ఉపయోగపడిందన్నారు. కొడుకు కోసం వాస్తు సరిద్దడానికి ఉన్న సచివాలయాన్ని కూల్చి కొత్తది కట్టిందన్నారు. సచివాలయం నిర్మిస్తే ఎవరికైనా ఉద్యోగాలు వచ్చాయా? ఎవరికైనా పనికొచ్చిందా అంటూ బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. పేద ప్రజలకు ఆ సచివాలయంతో ఏమైనా ప్రయోజనం ఒనగూరిందా అంటూ బీఆర్ఎస్‌పై ఆరోపణలు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కోసం కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకున్నారన్నారు. సద్దాం హుస్సేన్ లా ప్రాణభయంతో తనను తాను కాపాడేందుకు ప్రగతి భవన్‌లో బుల్లెట్ ప్రూఫ్ బాత్రూమ్‌లు కట్టుకున్నా డన్నారు. అదే విధంగా 8 లక్షల 11 వేల కోట్ల అప్పుతో మాకు రాష్ట్రాన్ని అప్పగించారన్నారు. ఆనాడు కాంగ్రెస్ ఏర్పాటు చేసిన విద్యా సంస్థలే మనకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఐటీఐఆర్ ను రద్దు చేయడం తప్ప వీళ్లు ఒక్క అదనపు ఎయిర్ పోర్టు నైనా తెచ్చారా అంటూ గత పాలనను ఏకీపారేశారు. పదేళ్లలో మెట్రోను ఒక కిలోమీటరైనా విస్తరించారా? అంటూ ప్రశ్నలు వేశారు. నగర విస్తరణతో పాటు మె ట్రో విస్తరణ ఎందుకుచేయలేదని, కాంగ్రెస్ మొదలు పెట్టిన సాగునీటి ప్రాజక్టులను పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదన్నారు. పదేళ్లలో 20లక్షల కోట్ల బడ్జెట్‌ను ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డును కూడా అమ్ముకున్నారన్నారు. పదేళ్ల కోసం కొత్త ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేసుకుంటు న్నామన్నారు. హైదరాబాద్ నగర ప్రజల కోసం పరితపించిన పీజేఆర్, శశిధర్ రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనేవారని.. ఇప్పుడు కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారని తూర్పార బట్టారు. మెట్రో, గోదావరి జలాలు, ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్యూచర్ సిటీని బ్యాడ్ బ్రదర్స్ అడ్డుకుంటున్నార న్నారు. తెలంగాణ ప్రజలకు ఉపయోగంలేని ప్రగతి భవ న్, కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్, సచివాలయం చూపిం చి ఇంకా ఎన్నాళ్ళు కాలం గడుపుతారని బీఆర్ఎస్ పై ఆరోపణలు గుప్పించారు. కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు దండుకుని దోచుకున్నారు తప్ప ప్రజలకు ఉపయోగపడే పని చేశారా? అని ప్రశ్నించారు. కేటీఆర్ తీసుకొచ్చింది కేవలం గంజాయి, డ్రగ్స్ మాత్రమేనన్నారు. మీ బావమ రిది బావమరిది డ్రగ్స్ తీసుకుని దొరికింది నిజం కా దా? అంటూ ఫైర్ అయ్యారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన మీరు చేసిన ఏ ఒక్క ప్రాజెక్టునైనా చూపించా లన్నారు. నగర అభివృద్ధిపై బ్యాడ్ బ్రదర్స్ ఇద్దరూ ఎక్క డ చర్చకు వచ్చినా మేం సిద్ధంగా ఉన్నామన్నారు. నగరాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రజా ప్రతినిధుల సహకారం ఉండాలన్నారు. అందుకే జూబ్లీహిల్స్ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలోని 695 చెరువులలో 44 చెరువులను బీఆర్ఎస్ కబ్జా చేసిందన్నారు. మీరు ఆక్రమించుకున్న చెరువులను విధించినందున హైడ్రా పై విషం చిమ్ముతున్నారన్నారు. బతుకమ్మ కుంటను ఆక్రమిం చుకున్న ఎడ్ల సుధాకర్ రెడ్డి ఎవరు బీఆర్ఎస్ కాదా? అంటూ ప్రశ్నించారు. సున్నం, నల్ల చెరువును ఆక్రమించుకుం ది నిజం కాదా.. అంటూ ఫైర్ అయ్యారు. వాటర్ హార్వె స్టింగ్ వెల్స్ నిర్మించి నగరంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా చేసింది హైడ్రా కాదా? ఈగల్ ఫోర్స్, హైడ్రా పై కేటీఆర్ కక్ష పెట్టుకున్నాడన్నారు. హైడ్రా ఎక్కడ తప్పు చేసిందో చెప్పు నిజ నిర్ధారణ కమిటీ వేద్దామన్నారు. కేసీఆర్ కుటుంబంతో ఉండే వాళ్ళందరినీ హరీష్ బీఆర్ఎస్ నుంచి బయటకు పంపేశారన్నారు. ఇప్పుడు ఇంట్లో కవితను కూడా బయటికి పంపేలా చేశారన్నారు. వీళ్లా తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడేది అని ఫైర్‌అయ్యారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

మొదటి పేజీ తరువాయి



లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు. అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు. ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండని సీఎం అన్నారు.

# ఢిల్లీతోపాటు ముంబైలో సాంకేతిక సమస్య

## విమానాల రాకపోకల్లో తీవ్ర అంతరాయం

**ముంబై,నవంబరు7 :** సాంకేతిక సమస్య కారణంగా ఢిల్లీలో వందలాది విమానాల రాకపోకలపై ప్రభావం ప డింది.ఇప్పుడు ముంబయిలోనూ అదే పరిస్థితి ఎదురైం ది. ఈ మేరకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ జారీ చేసింది. ఢిల్లీలో ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్‌లో సాంకేతిక సమస్య కారణంగా విమాన కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడిందని వెల్ల డించింది. విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉ ందని ప్రయాణికులను అప్రమత్తం చేసింది. అప్‌డేట్ల కో సం సంబంధిత ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని సూచిం చింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని తన ప్రకటన లో పేర్కొంది. ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ లో సాంకేతిక సమస్య వల్లే అంతరాయం ఏర్పడిందని ఎయి ర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఇప్పటికే వెల్లడించింది. దీన్ని పరిష్కరించేందుకు సాంకేతిక బృందాలు ప్రయత్ని స్తున్నట్లు తెలిపింది. ఢిల్లీ ఎయిర్‌పోర్టు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టు చేసింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టు టెర్మినళ్ల లోపల, బోర్డింగ్ గేట్ల వద్ద భారీ సంఖ్యలో ప్రయాణికులు క్యూలో వేచిచూడాల్సి వస్తోంది. ఈ సమస్యకు సైబర్ దాడి ఏమైనా కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాంకేతిక సమస్య కారణంగా ముంబైతో పాటు జైపూర్, లఖ్‌నవూ, వారణాసి, ఇతర అంతర్జాతీయ విమానాశ్ర యాల్లో కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతోంది.

# వందేమాతరంతో ఆత్మవిశ్వాసం




## అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా

## 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ

**హైదరాబాద్, నవంబరు 7:** వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోడీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని ప్రధాని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ అన్నారు. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఒక ప్రార్థన లాంటిదన్నారు.. ఇది మనల్ని చరిత్రలోకి తీసుకెళుతుంది. ఇది మన భవిష్యత్తుకు ధైర్యాన్ని ఇస్తుంది. భారతీయులు సాధించలేని సంకల్పం లేదు. సాధించలేని లక్ష్యం లేదని మోడీ పేర్కొన్నారు. నవంబర్ 7 అనేది ఒక చారిత్రాత్మక రోజు అని.. వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శు భాకాంక్షలు తెలిపారు. ఇక 1950లో భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన సందర్భంగా ఈ వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల 'వందే మాతరం'గా పరిగణించింది. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది 2026, నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా వందేమాతరం జాతీయ గేయం సంస్మరణోత్సవాలను జరపాలని నిర్ణయించింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
శనివారం 8 నవంబర్ 2025 కరీంనగర్


# ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర



- రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- బకాయిలు చెల్లించకుంటే చదువెలా సాగిస్తారు
- ప్రైవేట్ కాలేజీలకు మా మద్దతు కొనసాగిస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, నవంబరు 7:** ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసే కుట్రలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే.. ప్రైవేట్ కాలేజీ యజమాన్యాలని సీఎం రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తారా? అని ఫైర్ అయ్యారంటే అరథం చేసుకోవచ్చున్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రతినెలా బకాయిలు చెల్లిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చింది నిజం కాదా? అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చి మోసం చేసింది నిజం కాదా? అని నిలదీశారు. బకాయిలు చెల్లించకుండా కాలేజీలను మోసం చేస్తోంది నిజం కాదా? అని అన్నారు. శుక్రవారం బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతే.. మరి టోకెన్లు ఎందుకు ఇచ్చినట్లు? అని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ఎందుకు హామీ ఇచ్చారని నిలదీశారు. చట్టసభలో ఇచ్చిన హామీకే విలువ లేకుంటే ఇక అసెంబ్లీకి విలువ ఏముందని అడిగారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్‌రెడ్డే చెప్పారు కదా? అని గుర్తుచేశారు. ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోతే కాలేజీలు ఎలా నడవాలని నిలదీశారు. అధ్యాపకులకు జీతాలివ్వకపోతే విద్యార్థులకు చదవు చెప్పేదెవరు? అని అడిగారు. కాలేజీ యాజమాన్యాలపై సీఎంకు ఉన్న కోపంతో.. విద్యార్థుల జీవితాలను బలి చేయాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. చట్టం పేరుతో బెదిరింపులకు పాల్పడితే పాలన నడవదనే విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించి చట్టం గురించి మాట్లాడితే మంచిదని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తారా? ఎత్తి వేస్తారా? ప్రజలకు స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేదాకా.. విద్యార్థులు, అధ్యాపకులు, కాలేజీ యాజమాన్యాల ఆందోళనకు బీజేపీ మద్దతు కొనసాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# నేటి నుంచి తెరుచుకోనున్న కాలేజీలు

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కుదరిరన సయోధ్య
- భట్టితో సమాఖ్య ప్రతినిధుల చర్చలు
- వెంటనే బంద్ విరమిస్తున్నట్లు ప్రకటన



**హైదరాబాద్, నవంబర్ 7:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై నెలకొన్న సంక్షోభానికి తెరపడింది. ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కతో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు శుక్రవారం జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన యాజమాన్యాలు తమ సమ్మెను విరమించుకునేందుకు అంగీకరించాయి. దీంతో వేలాది మంది విద్యార్థులకు ఊరట లభించింది. అంగీకారం కుదరడంతో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు శనివారం తిరిగి తెరుచుకోనున్నాయి. శుక్రవారం సాయంత్రం కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమావేశమై, తమకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో సుమారు 1500 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ప్రస్తావించారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న భట్టి విక్రమార్క, ప్రభుత్వం తరఫున కీలక హామీలతో సమస్యను సత్వరం పరిష్కరించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ. 600 కోట్లు విడుదల చేసిందని తెలియజేశారు. అంతేకాకుండా, తక్షణమే మరో 600కోట్లు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. మిగిలిన 300కోట్లను త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ విధంగా, యాజమాన్యాలు కోరిన పూర్తి బకాయిలను చెల్లించడానికి ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. ఈ క÷-రమంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చల అనంతరం బంద్ విరమిస్తున్నట్టు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కళాశాలలతో పాటు డిగ్రీ, పీజీ కళాశాలలను ఈనెల 3వ తేదీ నుంచి బంద్ కారణంగా మూతబడ్డాయి. ప్రభుత్వంతో కాలేజీల యాజమాన్యాలు జరిపిన చర్చలు సఫలం కావడంతో కళాశాలలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు, పలువురు ఉన్నతాధికారులు చర్చల్లో పాల్గొన్నారు. బకాయిల చెల్లింపుతో ప్రస్తుత సమస్య పరిష్కారమైనప్పటికీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో భవిష్యత్తులో ఇలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి, సకాలంలో పారదర్శకంగా చెల్లింపులు జరిగేలా కొత్త మార్గదర్శకాలను సూచించడానికి త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని అమలు చేయనుంది.

# సీఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు



- ఓటర్లను బెదిరించే ధోరణిలో ప్రసంగాలు
- ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఇవ్వమనడం దారుణం
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, నవంబరు 7:** బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సీఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయం టున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ ఏర్పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. గ్యారంటీలు ఎగ్గొట్టిన అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. మూడేళ్ళ పాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్ అంటేనే బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి పారిశ్రామికవేత్తలను బెదిరించిన చరిత్ర రేవంత్ ది అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అడుగుతోన్న కళాశాలను రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను కేసీఆర్ కొనసాగించారని గుర్తుచేశారు. హైడ్రా విషయంలో డిప్యూటీ సీఎం భట్టి, సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారంటూ హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు మర్రి జనార్ధన్ రెడ్డి, రవీందర్ రావు ఇంటిపై దాడులను మాజీ మంత్రి ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తోందన్నారు. కాంగ్రెస్ అరాచకాలపై 20 ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హోంమంత్రిగా, విద్యామంత్రిగా, మున్సిపల్ మంత్రిగా.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఎ÷-లాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిపై రోజుకో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తరాలు రాస్తున్నారని.. సొంత ప్రభుత్వంపై ముఖ్యమంత్రికి పట్టు లేదంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ హయాంలో క్రైం రేటు పెరిగిందన్నారు. కమీషన్ల కోసం కమాండ్ కంట్రోలు సెంటర్‌లో సీఎం సమీక్షలు చేస్తున్నారని మాజీమంత్రి ఆరోపించారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు గెలిచినా తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. నవీన్ యాదవ్ తమ్ముడు వెంకట్ యాదవ్‌కు మూడు ఓట్లు ఉన్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని ఆరోపించారు. ప్రధాని చెప్పిన ఆర్ఆర్ టాక్స్‌పై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎప్పుడు వచ్చింది? ముస్లింలు ఎప్పుడు నుంచి ఉన్నారు అని నిలదీశారు. కాంగ్రెస్ లేకుంటే.. ముస్లింలు లేరన్న రేవంత్ రెడ్డి కామెంట్స్ అన్యాయమన్నారు. ముస్లింలను రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.



# శబరిమలకు ప్రత్యేక రైళ్లు..

**హైదరాబాద్, నవంబర్ 7:** అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలకు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసింది. శుక్రవారం నుంచి (నవంబర్ 7) జనవరి వరకు 60 ప్రత్యేక రైళ్లను తిప్పనుంది. చర్లపల్లి, మచిలీపట్నం, నర్సాపూర్ నుంచి శబరిమల సమీప స్టేషన్ల వరకు నడుపుతుంది. శుక్రవారం నుంచి ఈ రైళ్లకు సంబంధించిన టికెట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉంది. చర్లపల్లి నుంచి కొల్లాం (రైలు నంబర్ 07107)- నవంబర్ 17, 24 తేదీల్లో, డిసెంబర్ 1, 8, 15, 22, 29 తేదీల్లో, జనవరి 5, 12, 19 తేదీల్లో చర్లపల్లి నుంచి బయల్దేరుతాయి. ఇవి మరుసటి రోజు కొల్లాం చేరుకుంటాయి. మొత్తం 10 రైళ్లను అందుబాటులో ఉంచారు. ఇవి పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయి. కొల్లాం నుంచి చర్లపల్లి (రైలు నంబర్ 07108)- నవంబర్ 19, 26 తేదీల్లో, డిసెంబర్ 3, 10, 17, 24, 31 తేదీల్లో, జనవరి 7, 14, 21 తేదీల్లో కొల్లా నుంచి బయల్దేరుతాయి. మరుసటి రోజు చర్లపల్లి చేరుకుంటాయి. ఈ రైళ్లు రేణిగుంట, గూడూరు, గుంటూరు, పగిడిపల్లి మీదుగా వస్తాయి.

# ఉద్యోగాల కోసం సైబర్ ఉచ్చులో పడ్డ నిరుద్యోగులు

## వారిని కాపాడి స్వదేశీనికి రప్పించిన కేంద్రం

**న్యూఢిల్లీ, నవంబర్ 7:** ఉద్యోగాల పేరిట మోసపోయి, మయన్మార్, థాయ్‌లాండ్ సరిహద్దులో సైబర్ నేర కేంద్రంలో చిక్కుకున్న పలువురు బాధితులు దిల్లీ చేరుకున్నారు. కేంద్రప్రభుత్వం తీసుకున్న చొరవతో వీరు బంధవిముక్తులు అయ్యారు. ఉద్యోగాల పేరుతో మోసపోయి వీరు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కున్నారు. ఇందులో ఏపీకి చెందిన 11 మంది, తెలంగాణకు చెందిన మరో 11 మంది ఏపీ, తెలంగాణ భవన్‌లకు చేరుకున్నారు. అక్కడి అధికారులు నేటి మధ్యాహ్నం లోగా బాధితులను స్వస్థలాలకు చేర్చనున్నారు. సైబర్ నేరాల్లో చిక్కుకున్న పలువురు భారతీయులను ప్రత్యేక వైమానిక దళ విమానంలో విదేశాంగశాఖ అధికారులు దిల్లీకి తీసుకొచ్చారు. ఐటీబీపీ కేంద్రంలో అన్ని రకాల పత్రాలను పరిశీలించి, సంబంధిత రాష్ట్రాల యంత్రాంగంతో సంప్రదించిన తర్వాత తెలుగు రాష్ట్రాల అధికారులకు అప్పగించారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను చూసి మోసపోయి, నకిలీ ఉద్యోగాల మోజులో పడకుండా జాగ్రత్తపడాలని సూచించారు. స్వదేశంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

# ఇక్కడ పెట్టుబడులు పెట్టండి

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో 'తెలంగాణ' రోల్ మోడల్

## 'అమెరికా - యూటా' రాష్ట్ర పారిశ్రామికవేత్తలకు శ్రీధర్‌బాబు పిలుపు



**హైదరాబాద్, నవంబర్ 7:** ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన 'తెలంగాణ'లో అవకాశాలు పుష్కలమని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని అమెరికా - యూటా పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ - యూటా ఎండీ, సీవోవో డేవిడ్ కార్లెబాగ్ నేతృత్వంలోని 'యూటా పారిశ్రామికవేత్తల బృందం' శుక్రవారం సచివాలయంలో ఆయనను ప్రత్యేకంగా కలిసింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్, లైఫ్ సైన్సెస్, ఏఐ ఆధారిత హెల్త్ కేర్, క్లీన్ ఎనర్జీ, ఎడ్యుకేషన్, స్కిల్స్ తదితర రంగాల్లో 'యూటా-తెలంగాణ' మధ్య ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడికి గల అవకాశాలపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాక, గ్లోబల్ ఎకానమీకి సపోర్ట్ ఇచ్చేలా, లాంగ్-టర్మ్ వాల్యూ క్రియేషన్ కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో తీసుకొచ్చిన సంస్కరణలు, పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, ఏయే రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం, పరిశ్రమల ఏర్పాటుకు గల అనుకూలతలు, పారిశ్రామికవేత్తలకిచ్చే ప్రోత్సాహకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం టీ-హబ్, టీ- వర్క్స్, వీ హబ్ లను వరల్డ్ ట్రేడ్ సెంటర్ - యూటా, సిలికాన్ స్లోప్స్, యూటా టెక్ స్టార్టప్‌లతో అనుసంధానించేలా చొరవ చూపాలని ప్రతినిధి బృందాన్ని ఆయన కోరారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో యూనివర్సిటీ ఆఫ్ యూటా, బీవైయూ, న్యూమాంట్ యూనివర్సిటీలతో కలిసి రాష్ట్రంలోని ప్రముఖ విద్యా సంస్థలు ఉమ్మడి అకడమిక్, రీసెర్చ్ ప్రోగ్రామ్ లను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'యూటా' రాష్ట్రంతో పటిష్ఠమైన, దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సహకారం పెట్టుబడులకే పరిమితం కాకుండా ఇన్నోవేషన్, స్కిల్స్, టెక్నాలజీ రంగాల్లోఉమ్మడి ఆవిష్కరణలకు దిక్సూచీగా మారాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. తెలంగాణ లాంటి ఫాస్ట్-గ్రోయింగ్, డైనమిక్, ప్రో-యాక్టివ్ రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు 'యూటా' సిద్ధంగా ఉందని డేవిడ్ కార్లెబాగ్ అన్నారు. రాబోయే రోజుల్లో ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడి విషయంలో తెలంగాణతో కలిసి చురుగ్గా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో యూటా హౌజ్ ఆఫ్ రిప్రజంటేటివ్స్ జేసన్ థాంప్సన్, మాట్ మాక్‌ఫెర్సన్, నికోల్ మాక్‌ఫెర్సన్, లైఫ్ టైం ప్రెసిడెంట్ బీజే హాకే, జేకేడీ ప్రెసిడెంట్ మైక్ నెల్సన్, మోనెరె ఏఐ సీఈవో, కో-ఫౌండర్ మౌ నంది, భారత్ వ్యాలీ అడ్వైజర్లు స్టీవ్ వుడ్, సున్‌హాష్ లోడే, ఎక్విప్ సోషల్ ఇంపాక్ట్ టెక్నాలజీస్ ఫౌండర్ లక్ష్మీనారాయణ, ఐఐఆర్ఎఫ్ గురు సౌలే తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...
4 కరీంనగర్ శనివారం 8 నవంబర్ 2025



సంపాదకీయం

## స్వాతంత్ర్యోద్యమంలో ప్రేరణ మంత్రం

# వందేమాతరం!

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల్లో వందేమాతరం తరవాత భారతదేశం నా మాతృభూమి..అంటూ ప్రతిజ్ఞ చేయించేవారు. వందేమాతరం చదివిన తరవాతనే పాఠశాల తరగతి గదులు ప్రారంభం అయ్యేవి. ఆనాటి నిబద్దత ఇప్పుడు ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కనుమరుగయ్యింది. జగనణమన కూడా మనదేశ ఆత్మగా నిలిచింది. ఈ రెండు గీతాలకు భారతదేశంలో విడదీయరాని సంబంధం ఏర్పడింది. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతరం గీతానికి 150 వత్సరాలు. నిత్యనూతనంగా ఇప్పటికీ వందేమాతరం మార్మోగు తోంది. దేశాన్ని కట్టిపడేసే ప్రార్థనాగీతంగా ఇది ఎంతో ప్రాచుర్యం కలిగించింది. స్వాతంత్ర్య ఉ ద్యమ శ్లోకంగా నిలిచి నేటికీ జాతీయ గీతంగా భాసిల్లుతోంది. వందేమాతర గీతం తరవాతనే దేశవ్యాప్తంగా ఉత్తేజితం మొదలయ్యింది. బ్రిటిష్ వారిని పారదోలేందుకు ఇది ఎంతగానో తోడ్పడింది. ప్రజలను ఏకం చేయడంలో వందేమాతర గీతం నిప్పుకణికలా మండింది. ఎక్కడిక్కడ వందేమాతరం గీతాలాపనతో ప్రజలు ఉద్యమంలో దుమికారు. అందుకే ఆనాటి బ్రిటిష్ పాలకులు వందేమాతర గీతం పాడిన వారిపై దమనకాండకు తెగించారు. 1875లో కార్తిక శుక్ల నవమి, జగద్ధాత్రి పూజనాడు బంకించంద్ర ఛటర్జీ కలం నుంచి జాలువారిన వందేమాతర గీతం...స్వాతంత్ర్య ఉ ద్యమానికి ప్రేరణగా నిలిచింది. భారతదేశ పురాతన సాంస్కృతిక మూలాలు ఈ గీతరచనకు ప్రేరణనిచ్చాయి. సర్వ మంగళ మాంగళ్యే శివే... అంటూ సాగే దేవీమాత స్తోత్రం వందేమాతరం గీతానికి ప్రేరణగా భావిస్తారు. అందుకే కొందరు దీనిని పాడడానికి ఇప్పటికీ ఇష్టపడరు. ఇది మనదేశ దౌరభాగ్యంగా చూడాలి. మతం ముసుగులో కొందరు దీనిని తృణీకరించినా అది ప్రజల నరనరాల్లో జీర్ణించుకుపోయిన ఉత్తేజిత గీతంగా నిలిచింది. భారతదేశ చరిత్రలో మహోద్యమాలకు కళలూ పాటలూ అంతరాత్మగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అంతెందుకు తెలంగాణ ఉ ద్యమంలో పాటే పరవళ్లు తొక్కపోతే ఉద్యమమే లేదు. జాతి భావోద్వేగాలను వెన్నుతట్టి స్వాతంత్ర్య కాంక్ష అనే సమష్టి కార్యాచరణ కు పురిగొల్పడంలో వందేమాతరం గీతం కీలకభూమిక పోసించింది. అందుకే భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రత్యేకమైనదిగా వందేమాతరం గీతం నిలిచింది. ఈ అమర గీతం వెలువడి 150 సంవత్సరాలైనందున ఏడాదిపాటు దేశమంతటా ఉత్సవాలు నిర్వహించాలని కేంద్రం నిశ్చయించింది. స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించడమే కాదు, సాంస్కృతిక జాతీయవాదానికి బీజం వేసింది. భారతదేశమంటే మట్టి కాదనీ... కర్తవ్యం, అంకితభావాలతో పునీతమైన పుణ్యతీర్థమనీ ప్రబోధించింది. మహర్షి అరవిందుడు వర్ణించినట్లు– బంకించంద్రుడు ఆధునిక భారత రుషి. ఆయన పదాలు జాతి ఆత్మను మళ్లీ మేల్కొలిపాయి. నిదురిస్తున్న జాతి తన ఆత్మబలాన్ని కనుగొనేలా జాగృతం చేయడంలో వందేమాతరం గీతం ప్రముఖ భూమిక పోషించదనడంలో సందేహం లేదు. బ్రిటిష్ పాలకుల ఇనుప ఉక్కు సంకెళ్ల కింద నలిగిపోతున్న తరుణంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతికి ప్రభాత గీతమైంది. మన సంస్కృతి, నాగరికతల పట్ల గర్వాభిమానాలను రేకెత్తించే గానమైంది. అణువణువునా మాతృభూమిపై భక్తి, అనురక్తి ఉట్టిపడేలా మేల్కొలిపే రణనినాద గీతమైంది. వందేమాతరం భాషా ప్రాంతీయ భేదాలకు అతీతంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని జాగృతం చేసింది. బ్రిటిష్ వలస పాలకులపై ధిక్కార ప్రకటనగా ప్రజలు యావద్దేశంలో వందేమాతరం అంటూ నినదించారు. 1905లో బెంగాల్ విభజనపై నిరసన వెల్లువెత్తినప్పుడు వందేమాతరం అంతటా మార్మోగింది. దాంతో బ్రిటిష్ పాలకులు ఆ పాటను నిషేధించారు. కానీ, 1906 ఏప్రిల్ 14న బారిసాల్‌లో వేలమంది ఉద్యమకారులు ఆ నిషేధాన్ని ధిక్కరించి వందేమాతరం అంటూ ఘోషించారు. లాఠీ దెబ్బలకు రక్తమోడుతున్నా లెక్కచేయకుండా స్త్రీపురుషులు అలా ఘోషిస్తూనే ఉన్నారు. 1946లో తిరుగుబాటు చేసిన రాయల్ ఇండియన్ నేవీలోని భారతీయ నావికులు వందేమాతరం అంటూ నినదిస్తూ బ్రిటిష్ యుద్ధనౌకలపై జాతీయ పతాకను ఆవిష్కరించారు. మొద్దునిద్రలో ఉన్నవారినైనా మేల్కొలిపే మంత్రశక్తి వందేమాతరానికి ఉందని మహాత్మాగాంధీ పేర్కొన్నారు. ఇన్నేళ్లయినా వన్నె తగ్గకుండా మనజీవితాల్లో అది పెనవేసుకుపోయింది. భారతజాతిని కలసి ఉంచే గీతంగా నిలిచింది. స్వాతంత్ర్య ఉ ద్యమంలో వెలిగిన ఈగీతాజ్యోతి ఇంకా జ్వాజ్వల్యమానంగా వెలుగుతోంది. ఇప్పుడు ఏడాది ఉత్సవాల్లో భాగంగా వందేమాతరం పూర్తిరూపంలో ప్రతిధ్వనిస్తూ యువత మనసుల్లో సాంస్కృతిక జాతీయవాదాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. వందేమాతరం కేవలం గత వైభవ స్మరణం కారాదు. మనజాతిని మేల్కొలిపే ఉజ్వల భవిష్యత్తుకు ప్రేరణగానూ తీసుకోవాలి. భారత ఆత్మను ఆవహించుకునే గీతంగా చూడాలి. ఘనమైన భారతదేశ సంస్కృతీ నాగరికతలపై మనకున్న అభిమానాలకు నిదర్శనమైన ఆ గీతస్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావడం మనందరి బాధ్యత. వందేమాతరం పారతంత్ర భారతదేశానికి తొలి మేల్కొలుపు. మొక్కవోని దీక్షను చాటిన స్వేచ్ఛా గీతమది. భారతదేశపు ఆత్మ నుంచి జనించిన ఈ గీతం అజరామజరంగా నిలుస్తుంది. తరతరాలకు ఉత్తేజమిస్తుంది. భారతీయత అనే కోణం నుంచి మన చరిత్ర, సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను వీక్షించి... నిరంతరం స్ఫూర్తి పొంది... సదా కార్యాచరణలో నిమగ్నం కావాలని ప్రబోధించే దివ్య గానంగా వందేమాతరం నిరంతర స్మరణ కావాలి. పాలకులు దీన్ని ప్రేరణగా తీసుకుని భారత పునరుజ్జీవానికి అంకితం కావాలి. కేవలం గీతాలాపనతో సరిపుచ్చక భారత ఉజ్వల భవిష్యత్‌కు ప్రేరణగా తీసుకోవాలి. దేశంముందు వందనం చేయడంతో పాటు, సంకల్ప సిద్ధి కోసం వందేమాతరం గీతాన్ని ఆలపించాలి. దేశీయంగా స్వయం సమృద్ధి సాంధించేందుకు నేటికీ ఇది ప్రేరణ మంత్రంగా నిలవాలని ఆశిద్దాం.

# ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, నా మిత్రుడు

- 2026లో భారత్ లో పర్యటిస్తా
- వాణిజ్య సంబంధాలను పటిష్టం చేస్తా
- డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నవంబర్ 7:** అమెరికా– భారత్ మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీని ఉ ద్దేశించి అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, తన మిత్రుడు అంటూ కొనియాడారు. అలాగే, ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసే ప్రయత్నాల్లో భాగంగా, వచ్చే ఏడాది తాను భారత్‌ను సందర్శించే అవకాశం ఉందని ట్రంప్ ప్రకటించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్‌తో వాణిజ్య చర్చలపై విలేకరులు ప్రశ్నలు అడిగారు. ఈ క్రమంలో మోదీతో తన చర్చలు అద్భుతం గా సాగుతున్నాయని ట్రంప్ సమాధానం చెప్పారు. ప్రధాని మోదీ రష్యా నుంచి ఇంధన కొనుగోలును చాలా వరకు ఆపేశారు. ఆయన నాకు మిత్రుడు, మేము మాట్లాడుతుంటాం. మోదీ గొప్ప వ్యక్తి. ఆయన నాకు మిత్రుడు, ఆయన నన్ను అక్కడికి రావాలని ఆహ్వానించా రు. నేను తప్పకుండా వెళతాను. పర్యటనను ఖరారు చేస్తామని అన్నారు. తాను భారత్‌కు వెళతానని ట్రంప్ చెప్పిన నేపథ్యంలో వచ్చే ఏడాది వెళ్లే అవకాశం ఉందా? అని విలేకరులు అడిగారు. దీనికి ట్రంప్ బదిలిస్తూ 'అవును, వచ్చే ఏడాది ఉండొచ్చు' అని సమాధానం చెప్పారు. వాస్తవానికి భారత్?లో జరగాల్సిన క్వాడ్ మీటింగ్‌కు ట్రంప్ రావాల్సి ఉంది. అయితే ట్రంప్ ఇకపై క్వాడ్ సమ్మిట్ కోసం భారత్‌కి రాకపోవచ్చని అన్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఒక వ్యాసంలో పేర్కొంది. భారత్‌తో వాణిజ్య సుంకాల (టారిఫ్) వివాదాల నేపథ్యంలో ఆ ప్రయాణాన్ని వాయిదా వేసినట్లు ఆ రిపోర్ట్ తెలియజేసిం ది. అయితే ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు రెండు దేశా ల మధ్య సంబంధాలు మళ్లీ సానుకూల దిశలో సాగుతు న్నా ఓయనే సంకేతంగా భావించవచ్చు. ప్రస్తుతం భారత్ – అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కీలక దశలో ఉ న్నాయి. ఈ క్రమంలో ట్రంప్ నుంచి ఇలాంటి కామెంట్స్ రావడం ప్రాధాన్యత సంతరించుకొన్నది. రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో అమెరికా అదనంగా 25 శాతం సుంకాలని విధించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యాను ఆర్థికంగా ఒంటరి చేయాలని భారత్‌పై ట్రంప్ అదనపు సుంకాలను విధించారు. అయితే, తాజాగా భారత్ రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లను తగ్గించుకోవాలని నిర్ణయించినట్లు ఇటీవల ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతేకాకుండా, ఆగిపోయిన వాణిజ్య చర్చలు కూడా ఫలప్రదంగా సాగుతున్నట్లు వెల్లడించారు. దీపావళి రోజు కూడా మోదీకి కాల్ చేసి ట్రంప్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రష్యా చమురు కొనుగోలు, వాణిజ్యంపై చర్చించినట్లు ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా దీనిపై క్లారిటీ ఇచ్చారు. అధ్యక్షుడు ట్రంప్ భారత్–అమెరికా సంబంధాలపై సానుకూలంగా ఉ న్నారని, వైట్‌హౌస్‌లో జరిగిన దీపావళి వేడుకల సందర్భంగా ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడారని ధృవీకరించారు. అయితే రష్యా నుంచి భారత్ ఇంధన కొనుగోళ్లను తగ్గించుకుంటుందన్న ట్రంప్ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నెల ప్రారంభంలో స్పందించింది. తమ దేశం ఇంధన విధాన నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలు, వినియోగదారుల సంక్షేమం ఆధారంగా మాత్రమే ఉంటాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

# వందేమాతరం జాతీయవాద జ్వాలను రగిలిస్తోంది

## అమిత్ షా కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నవంబర్ 7:** వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండాయి. స్వాతంత్ర్యోద్యమంలో ఆ గేయం ప్రజల్లో ఎంతో స్ఫూర్తి నింపింది. అయితే ఆ గేయం దేశ ప్రజల్లో ఇప్పటికీ నిరంతరం జాతీయవాద జ్వాలను రగిలిస్తోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. దేశ ఐక్యత, దేశభక్తి, యువతలో ఉత్తేజానికి ఆ గేయం ఇంకా మూలంగానే ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా ఓ పోస్టు చేశారు. నవంబర్ 7వ తేదీ నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7వ తేదీ వరకు వందే మాతరం ఉత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. వందేమాతర గేయం కేవలం పదాల అల్లిక కాదు అని, అది భారత దేశ అంతరాత్మను అందించిన స్వరమన్నారు.



ఆంగ్లేయులకు వ్యతిరేకంగా వందేమాతర గీతం దేశాన్ని ఐక్యంగా నిలిపిందన్నారు. స్వాతంత్ర్యోత్సవ జాగరణను బలోపేతం చేసిందన్నారు. మాతృదేశం కోసం అంకితమయ్యేలా, గర్వపడేలా, స్ఫూర్తి పొందేలా ఆ గేయం విప్లవకారుల్ని ఆకట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాదితో మన జాతీయ గీతానికి 150 ఏళ్లు నిండుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ గేయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి బలమైన స్వరంలో పూర్తి పాటను పాడాలని, భవిష్యత్తు తరాలకు వందేమాతర గేయం ప్రేరణగా నిలుస్తుందని అమిత్ షా తెలిపారు. వందేమాతర గీతాన్ని బంకిమ్ చంద్ర ఛటర్జీ కంపోజ్ చేశారు. సాహిత్య జర్నల్ బంగదర్శన్‌లో నవంబర్ 7, 1875లో ఈ గేయం పబ్లిష్ అయ్యింది. ఆ తర్వాత 1882లో ప్రచురించిన ఆనందమట్ నవలలోనూ ఈ గేయాన్ని ఆయన పొందుపరిచారు. రబీంద్రనాథ్ ఠాకూర్ ఈ గేయానికి మ్యూజిక్ అందించారు.

## ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో

# సాంకేతిక సమస్య

### విమానాల రాకపోకలకు అంతరాయం



**న్యూఢిల్లీ, నవంబర్ 7:** దేశ రాజధాని దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం సాంకేతిక సమస్య తలెత్తింది. ఎయిర్‌పోర్టులోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతికలోపం తలెత్తడంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీని కారణంగా దాదాపు 100కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఒకటైన దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోజుకు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తున్న ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు. తాము ప్రయాణిస్తున్న విమానం రన్‌వేపై అరగంటకు పైగా నిలిచిపోయిందని, ఏటీసీ సిస్టమ్‌లో సమస్య వల్లే ఈ జాప్యం జరిగిందని సిబ్బంది తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. ఈ గ్లిచ్ కారణంగా విమానాల రాకపోకలు రెండింటికీ కొంతసేపు అంతరాయం ఏర్పడింది. దీంతో బోర్డింగ్ గేట్ల వద్ద ప్రయాణికుల రద్దీ పెరిగిపోయింది. సాంకేతిక బృందాలు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నాయని, త్వరలోనే కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తాయని ఎయిర్ ఇండియా సిబ్బంది ప్రయాణికులకు సర్దిచెప్పారు. ఆశ్చర్యకరంగా ఇదే విమానాశ్రయంలో ఇలాంటి సాంకేతిక సమస్య తలెత్తడం ఈ వారంలో ఇది రెండోసారి. కేవలం రెండు రోజుల క్రితం, బుధవారం కూడా ఇదే తరహాలో సమస్య తలెత్తగా, దాన్ని పరిష్కరించినట్లు, కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయని విమానాశ్రయ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలతో ముందుకు సాగవచ్చని కూడా సూచించారు. బుధవారం నాటి సమస్యపై ఎయిర్ ఇండియా స్పందిస్తూ.. థర్డ్–పార్టీ కనెక్టివిటీ నెట్‌వర్క్‌లో సమస్య కారణంగా కొన్ని ఎయిర్‌లైన్స్‌తో పాటు తమ చెక్–ఇన్ సిస్టమ్‌లు కూడా ప్రభావితమయ్యాయని, అందుకే విమానాలు ఆలస్యమయ్యాయని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలిపింది. సిస్టమ్‌ను పునరుద్ధరించామని, అయితే పరిస్థితి చక్కబడే వరకు కొన్ని విమానాలు ఆలస్యంగా నడవొచ్చని వివరించింది. అయితే, అంతా సర్దుకుందని ప్రకటించిన రెండు రోజులకే అదే తరహా సమస్య పునరావృతం కావడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. తాజా ఘటనపై ఎయిర్‌లైన్స్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.



## రష్యాలో భారతీయ విద్యార్థి

# అనుమానాస్పద మృతి

**లక్ష్మణ్‌గఢ్, నవంబర్ 7:** పాలు కొనడానికి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమయ్యాడు. 19 రోజుల తర్వాత అతని మృతదేహం ఓ నదిలో దొరికింది. రాజస్థాన్‌లోని లక్ష్మణ్‌గఢ్ పరిధిలోని కఫన్‌వాడ గ్రామానికి చెందిన అజిత్ సింగ్ చౌధరి అనే యువకుడు.. రష్యాలోని బష్కిర్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. యూఫా నగరంలో ఉంటున్న అతడు అక్టోబర్ 19న ఉదయం 11 గంటల సమయంలో పాలు కొనుగోలు చేయడానికి వెళ్తున్నానని చెప్పి హాస్టల్ నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాలేదు. దీంతో అదృశ్యమైన అతని గురించి పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం అతని మృతదేహం వైట్ రివర్ డ్యామ్‌లో లభించింది. అయితే దీనిపై రష్యాలోని ఇండియన్ ఎంబసీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. కానీ అతని మృతికి సంబంధించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. 19 రోజుల క్రితమే నది ఒడ్డున అతని దుస్తులు, మొబైల్ ఫోన్, బూట్లు లభించాయని విదేశాంగ శాఖ మాజీ మంత్రి జితేంద్ర సింగ్ అల్వార్ వెల్లడించారు. అనుమానాస్పద పరిస్థితుల్లో యువకుడితో ఏదో అసహ్యకరమైన ఘటన జరిగిందని ఎక్స్ వేదికగా ఆయన ఆరోపించారు. ఎన్నో ఆశలతో అతని కుటుంబ సభ్యులు వైద్యవిద్యను అభ్యసించేందుకు 2023లో రష్యాకు పంపించారు. అయితే అతని మృతదేహం నదిలో లభించిందని ఈ రోజు వచ్చిన వార్త దిగ్భ్రాంతి కలిగించిందని పేర్కొన్నారు.

# పాక్ పత్రిక ది ఫ్రాంటియర్ కథనాలు

## ఆగ్రహం వ్యక్తం చేసిన రష్యా

**మాస్కో, నవంబర్ 7:** పాకిస్థాన్‌కు చెందిన పత్రికల తీరుపై మాస్కో మండిపడ్డది. వ్యతిరేక, అసత్య కథనాలు రాయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ది ఫ్రాంటియర్ పోస్టు అనే ఆంగ్ల భాషా దిన పత్రికపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది. మాస్కోకు వ్యతిరేకంగా ఈ పత్రిక కథనాలు ప్రచురిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు పాక్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. ది ఫ్రాంటియర్‌లో రష్యన్ వ్యతిరేక కథనాలను మేం గమనించాం. ఈ పత్రికకు సంబంధించిన ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉన్నందున దీన్ని పాకిస్థానీ అని పిలువలేము. పత్రిక తన సంపాదకీయంలో నిరంతరం రష్యా విదేశాంగ విధానం, నాయకత్వాన్ని విమర్శిస్తూ కథనాలు ప్రచురిస్తుందని పేర్కొంది. ఇతర దేశాల అజెండాపై కథనాలను ఎంపిక చేసే విషయంపై అమెరికనైజ్డ్ బృందం బాధ్యత వహిస్తుందని.. అది రష్యా విదేశాంగ విధానాలకు, అధ్యక్షుడు పుతిన్ విమర్శకులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించింది. తమ దేశానికి సానుకూలంగా ఉండే ఒక్క కథనం కూడా ఈ పత్రికలో రాలేదని పేర్కొంది. అఎ÷–గాన్ వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే ఈ వార్తా పత్రిక.. మాస్కో ఫార్మాట్ ఆఫ్ కన్సల్టేషన్స్‌ను పూర్తిగా విస్మరించడం గమనార్హం అని వెల్లడించింది.



# వందేమాతరం గీతాలాపన

## హాజరైన ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్

**నేటి సాక్షి, సిరిసిల్ల:** దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏవో రాంరెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం వందేమాతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వీర ప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.
- నేటి సాక్షి, వేములవాడ



## సామూహిక వందేమాతర గీతాలాపన

నేటి సాక్షి, సిరిసిల్ల: వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ శుక్రవారం ఎస్పీ మహేశ్ బీగితే సామూహిక వందేమాతర గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు రవి, నాగేశ్వరరావు, మధుకర్, ఆర్ఐలు రమేశ్, యాదగిరి, ఎస్ఐలు కిరణ్ కుమార్, క్రాంతి కుమార్, రాజు, సాయికిరణ్, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు నిజాయితీ, ఐక్యత, గర్వంతో దేశానికి సేవ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ 1875లో బంకించంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మగా నిలిచిందన్నారు.
- నేటి సాక్షి, సిరిసిల్ల

# రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే సమస్య ఉందా?

## అయితే రోజూ వీటిని తినండి.. ఎంతో మేలు జరుగుతుంది..!



గాయాలు అయినప్పుడు ఎవరికైనా సరే సహజంగానే కాసేపట్లో రక్తం గడ్డకడుతుంది. ఇది శరీరం నిర్వర్తించే సహజసిద్ధమైన ప్రక్రియ. దీని వల్ల తీవ్ర రక్త స్రావం అవకుండా ప్రాణాంతకం అవకుండా శరీరం తనను తాను రక్షించుకుంటుంది. అయితే కొందరికి రక్త నాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. ఇది తీవ్రమైన అనారోగ్య సమస్య అని చెప్పవచ్చు. రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టడాన్ని డీప్ వీన్ త్రాంబోసిస్ అంటారు. ఈ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. హిమోగ్లోబిన్ స్థాయిలు అధికంగా ఉండడం, రక్తం లేదా ఎర్ర రక్త కణాలు మోతాదుకు మించి ఉత్పత్తి అవడం, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలను అతిగా తినడం, శరీరం లోపల రక్త నాళాలకు గాయాలు అవడం వంటి కారణాల వల్ల రక్త నాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. అయితే ఈ సమస్యకు వైద్యులు మందులను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. రక్తాన్ని పలుచగా చేసే మందులను వైద్యులు ఇస్తారు. అయితే ఆ మందులతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే ఈ సమస్య నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఫలితంగా గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

### పసుపు..

రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టే సమస్య ఉన్నవారు ఆహారాలను ఆచి తూచి తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలి, కొన్నింటిని తీసుకోవాల్సి ఉంటుంది. బ్లడ్ క్లాట్‌లను తగ్గించేందుకు పసుపు బాగా పనిచేస్తుంది. పసుపులో కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టకుండా చూస్తుంది. పసుపు వల్ల రక్త నాళాల వాపులను సైతం తగ్గించుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పసుపులో యాంటీ త్రాంబోటిక్, యాంటీ కో ఆగులంట్ లక్షణాలు ఉంటాయి. కనుక శరీరం లోపలి భాగంలో బ్లడ్ క్లాట్స్ ఏర్పడవు. పసుపును గోరు వెచ్చని నీటిలో కలిపి రోజుకు ఒకసారి తాగాలి. రాత్రి పూట ఇలా చేస్తుండాలి. దీని వల్ల ఎంతగానో ఫలితం ఉంటుంది.

### వెల్లుల్లి, ఎండు మిర్చి..

రక్త నాళాల వాపులను తగ్గించడంతోపాటు రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్‌ను కరిగించేందుకు గాను వెల్లుల్లి కూడా ఎంతగానో పనిచేస్తుంది. ఇందులో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు బ్లడ్ క్లాట్స్‌ను కరిగిస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుండాలి. దీని వల్ల బ్లడ్ క్లాట్స్ కరిగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. వెల్లుల్లిలో ఉండే ఔషధ గుణాలు రక్త నాళాలను వెడల్పుగా చేసి ప్రశాంతంగా మారేలా చేస్తాయి. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. రక్త సరఫరా మెరుగు పడి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూసుకోవచ్చు. అదేవిధంగా పండు మిర్చి లేదా ఎండు మిర్చిని కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిలోనూ రక్తాన్ని పలుచగా చేసే గుణాలు ఉంటాయి. వీటిల్లో సాలిసిలేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తం గడ్డ కట్టకుండా చూస్తాయి. వీటిల్లో ఉండే క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం రక్త నాళాల్లోని క్లాట్స్‌ను కరిగించి రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. రక్త నాళాల్లో కొవ్వు చేరకుండా ఉంటుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.

### అర్జున చెట్టు బెరడు..

రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టే సమస్య ఉన్నవారు అర్జున చెట్టు బెరడును ఉపయోగిస్తుంటే మేలు జరుగుతుంది. ఈ బెరడును కొద్దిగా తీసుకుని ఒక గ్లాస్ నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ నీళ్లను తాగాల్సి ఉంటుంది. ఇలా రోజూ చేస్తుండాలి. దీని వల్ల గుండె కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వాపులు తగ్గిపోతాయి. రక్త నాళాల్లో ఉండే క్లాట్స్ కరుగుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అర్జున చెట్టు బెరడు మనకు మార్కెట్‌లో పొడి రూపంలోనూ లభిస్తుంది. దాన్ని కూడా ఉపయోగించవచ్చు. అలాగే రోజూ గుప్పెడు అవిసె గింజలను కాస్త పెనంపై వేయించి తింటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ గింజల్లో అధికంగా ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకోవడం వల్ల రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూసుకోవచ్చు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఎస్‌హెచ్‌జీ సభ్యులకు యూనిఫామ్స్

- సిద్ధమవుతున్న 64 లక్షల చీరలు
- చీరల ఉత్పత్తిని పరిశీలించిన ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**నేటి సాక్షి, సిరిసిల్ల:** రాష్ట్రంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు (యూనిఫామ్స్) సిద్ధవుతున్నాయని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల పంపిణీ చేసే ఇందిరా మహిళా శక్తి చీరల (యూనిఫామ్స్) ఉత్పత్తి ప్రక్రియ, ఇతర అంశాలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు జిల్లాకు రాగా, వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఇన్‌చార్జి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు చీరలు అందజేయడంతో ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్మికులు ఎంతో నైపుణ్యంతో చీరలు నేస్తారని వివరించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేసినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందితే తమ కుటుంబంతోపాటు సమాజ అభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలను భాగస్వామ్యులను చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఎస్ హెచ్ జీ మహిళా రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

### వస్త్ర ఉత్పత్తి పరిశీలన

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వెంకట్రావునగర్ లోని మరమగ్గాల యూనిట్, గీతానగర్ లోని ప్రాసెసింగ్ యూనిట్, వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంను పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి మరమగ్గాల పై సిద్ధం అవుతున్న చీరలను ఇన్‌చార్జి కలెక్టర్, ఆయా జిల్లాల మహిళా సంఘాల బాధ్యులు నేరుగా పరిశీలించారు. దారం నుంచి చీరల తయారయ్యే విధానాన్ని చూసి, దాని వివరాలను కార్మికులు, యజమానులను మహిళలు అడిగి తెలుసుకున్నారు. తాము వివిధ రకాల చీరలు కొనుగోలు చేసి వినియోగిస్తామని, మొదటి సారి వాటి తయారీ ప్రక్రియ, ఇతర దశలు, ప్యాకింగ్, గోడౌన్ ను నేరుగా చూసే అవకాశం వచ్చిందని తెలిపారు. కార్మికుల నైపుణ్యం, తయారీ విధానంపై అవగాహన వచ్చిందని పేర్కొన్నారు. ఎంతో నాణ్యతతో ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంపై దృష్టి సారించి ముందుకెళ్లాలి

- చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి
- మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ప్రారంభించిన ఇన్‌చార్జి కలెక్టర్

**నేటి సాక్షి, సిరిసిల్ల:** యువత ఒక లక్ష్యాన్ని నిర్ణయించి, ముందుకు సాగాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 29వ జాతీయ యువజనోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజనోత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. విద్యార్థులు, యువత స్వామి వివేకానందుని సందేశాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాను అవసరం మేరకు వాడాలని సూచించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలన్నారు.



కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల యువతీ యువకులు, కళాకారులు, వివిధ కళా బృందాలు పాల్గొన్నాయి. జానపద నృత్యాలు బృందం, జానపద గేయాలు జానపద గేయాలు బృందం, కథా రచన, పద్య రచన, కవిత్వం, చిత్రలేఖనం, వకృత్వం పోటీ నూతన ఆవిష్కరణలు/ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళ వంటి పోటీలు నిర్వహించగా, దాదాపు 400 మంది యువతీ యువకులు, కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ.రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పిల్లలు ప్రశ్నించడం నేర్చుకోవాలి

**నేటి సాక్షి, కరీంనగర్:** జన విజ్ఞాన వేదిక కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా పాఠశాల స్థాయిలో జరిగిన పరీక్షను కరీంనగర్ ఓల్డ్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కేశవరెడ్డి, జిల్లా బాధ్యులు దేవేందర్, సంపతి రమేశ్, ఆంజనేయులు హాజరై మాట్లాడారు. పిల్లల్లో సైన్స్‌పై ఆసక్తి కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలు మూఢనమ్మకాలను నమ్మకుండా ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ర్యాగింగ్ నేరపూరిత చర్య



**నేటి సాక్షి, వేములవాడ:** ర్యాగింగ్ నేరపూరిత చర్య అని, ఎక్కడైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం సీఐ ఆధ్వర్యంలో వేములవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఇందులో భాగంగా సీఐ విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, విద్యార్థి జీవితంపై దాని ప్రభావం, సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్‌తో పాటు ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## నేలవాలిన పంట..
## కుప్పకూలి రైతన్న మృతి

గంభీరావుపేట మండలంలో విషాదం



**నేటి సాక్షి, గంభీరావుపేట:** కుప్పకూలి రైతు మృతి చెందిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరంలో విషాదం నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ధ్యానబోయిన ఇజ్జయ్య (65) తన ఎకరం పొలంలో వరి పంట సాగు చేశాడు. సాగు చేసిన వరి పంట ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నేలవాలింది. శుక్రవారం పొలం వద్దకు వెళ్లిన రైతు పంటను చూసి ఒక్కసారిగా కుప్పకూలి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

## యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**నేటి సాక్షి, వాంకిడి :** టీఎస్ యూటీఎఫ్ వాంకిడి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. శుక్రవారం స్థానిక సన్ సైన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షులుగా బండే హరీష్, మండల ప్రధాన కార్యద ర్శిగా నాగరాజు, ఉపాధ్య క్షులుగా రాజలింగు, ఉపాధ్యక్షురాలుగా శారద, కోశాధికారిగా ఎన్. సాయి కుమార్ ఎంపికయ్యారు. కార్య దర్శులుగా, సాయి నాగేందర్, మహేందర్, దశరథ్, లక్ష్మి, చైతన్య, ప్రశాంత్, జి. మహేందర్, మహిళా కమిటీ కన్వీనర్‌గా శోభ, ఆడిట్ కమిటీ కన్వీనర్ రవికుమార్, ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా కేశవరావు, మండల కమిటీ సభ్యులు రాజు, శృతిక, వెంకట నాగేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రమేష్, జిల్లా కార్యదర్శులు దుర్గయ్య, నవీన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యుడు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యారంగంలోని సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.



## రాజన్న ఆలయంలో కార్తీక దీపోత్సవం

**నేటి సాక్షి, వేములవాడ:** వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాల గత నెల 22 నుంచి సామూహిక కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం 17వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు గారు భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఉద్యోగులు చేతులమీదుగా వాయనం, పసుపు కుంకుమ, అక్షింతలు, గాజులతో పాటు స్వామివారి ఫోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్లు టీ. రాజేశ్వర్, గట్టు గౌతమ్, కంఠం చైతన్య, ఆలయ అర్చకులు, వేద పండితులున్నారు.

## నిబంధనలకు అనుగుణంగా సీఎంఆర్ సరఫరా చేయాలి

మిల్లర్లతో సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్

**నేటి సాక్షి, సిరిసిల్ల:** రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేశ్ ఆదేశించారు. సీఎంఆర్ సరఫరా, ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారెంటీ తదితర అంశాలపై జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని రా రైస్ మిల్లులవారిగా కేటాయించిన ధాన్యం, ఎఫ్సీఐకి ఇచ్చిన బియ్యం వివరాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాశ్, డీటీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY
శనివారం 8 నవంబర్ 2025 కరీంనగర్




# శుభ్‌మన్ గిల్‌పై వేటు పడేనా?

**ఆస్ట్రేలియాతో ఆఖరి పోరుకు భారత్ సిద్ధం**

**బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియాతో నాలుగో టీ20**

**సంజూను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్**

**ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యం**

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచిన భారత జట్టు ఆఖరి పోరుకు సిద్ధమైంది. శనివారం బ్రిస్బేన్ వేదికగా జరిగే మ్యాచ్‌లో ఆతిథ్య ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. నాలుగో టీ20లో అద్భుత విజయాన్ని అందుకున్న టీమిండియా ఆఖరి మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగించి సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటుంది. మరోవైపు యాషెస్ సిరీస్ నేపథ్యంలో సీనియర్లు దూరమైన వేళ యువ ప్లేయర్లతో ఆడుతున్న ఆసీస్.. సిరీస్ సమం చేయడంపై కన్నేసింది. టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహకంలో భాగంగా ఆఖరి మ్యాచ్‌లోనూ మార్పులు చేసే అవకాశం ఉంది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డితో పాటు సంజూ శాంసన్‌ను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. ఈ ఇద్దరి కోసం వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు శివమ్ దూబేకు విశ్రాంతి ఇవ్వవచ్చు.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్‌ను టీమిండియా ప్రయోగాలకు ఉపయోగించుకుంది. హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లను తొలి రెండు టీ20ల్లో ఆడించగా.. జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. దాంతో మూడో టీ20లో ఈ ముగ్గురిపై వేటు వేసిన గంభీర్.. జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్‌లకు అవకాశాలు కల్పించింది. ఈ ముగ్గురు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. నాలుగో టీ20లో జితేశ్, సుందర్ విఫలమైనా.. ఆఖరి మ్యాచ్‌లో కొనసాగించనున్నారు. రెండు మినహా తుది జట్టులో భారీగా మార్పులు జరిగే అవకాశం లేదు. బ్యాటింగ్‌లో సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ సత్తా చాటాల్సి ఉంది. ముఖ్యంగా సూర్య వైఫల్యం విమర్శలకు దారి తీస్తోంది. బౌలింగ్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లతో పాటు స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి,వాషింగ్టన్ సుందర్‌లు పంచుకోనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి కూడా అండగా నిలవనున్నాడు.



**ఆస్ట్రేలియాతో నాలుగో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ(కీపర్), అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి.



# ఎమ్మెస్కే ప్రసాద్‌కు ఘోర అవమానం!

టీమిండియా మాజీ చీఫ్ సెలెక్టర్, తెలుగు తేజం ఎమ్మెస్కే ప్రసాద్‌కు ఘోర అవమానం ఎదురైంది. ప్రపంచకప్ విన్నర్, తెలుగు తేజం శ్రీచరణికి ఘన స్వాగతం పలికేందుకు గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ఎమ్మెస్కే ప్రసాద్‌ను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకుంది. ఈ వ్యవహారంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెస్కే ప్రసాద్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మాజీ క్రికెటర్, చీఫ్ సెలెక్టర్‌గా తనకు ప్రోటోకాల్ ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెస్కే ప్రసాద్.. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) ప్రతినిధులపై కూడా బీసీసీఐకి ఫిర్యాదు చేసే యోచనలో ఉన్నారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా ఎమ్మెస్కే ప్రసాద్ అద్భుత పనితీరు కనబర్చాడు. 2009 నుంచి 2014 వరకు ఈ బాధ్యతలు నిర్వర్తించిన ఎమ్మెస్కే ప్రసాద్.. క్రికెటర్లకు అనేక మౌళిక వసతులు కల్పించాడు. ఏసీ క్రికెట్ అకాడమీలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఏసీఏ మైదానాల అభివృద్ధికి కృషి చేశారు. ఈ పని తీరుకు రివార్డ్‌గానే అతనికి చీఫ్ సెలెక్టర్ పదవి దక్కింది. అలాంటి ఆటగాడిని సెక్యూరిటీ అడ్డుకోవడంపై క్రికెట్ అభిమానులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ అయిన ఎమ్మెస్కే ప్రసాద్.. 1999-2000 మధ్య భారత్ తరఫున ఆరు టెస్టు మ్యాచ్‌లు మరియు 17 వన్డేలు ఆడాడు. 2016 నుంచి 2019 వరకు భారత చీఫ్ సెలెక్టర్‌గా పని చేశారు.

## ప్రతీకా రావల్‌కు దక్కనున్న గౌరవం



మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో భారత ఓపెనర్ ప్రతీకా రావల్ అద్భుతంగా రాణించింది. అయితే సెమీఫైనల్‌కు ముందు బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో గాయపడిన ప్రతీక జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. దీంతో ఫైనల్ మ్యాచ్ అనంతరం ప్రతీకకు వరల్డ్‌కప్ విన్నర్ మెడల్ ఇవ్వలేదు. . ఫైనల్ మ్యాచ్ దాకా జట్టులో ఉన్నవాళ్లకే మెడల్ అందిస్తారు. ఈ కారణంగానే ప్రతీకకు మెడల్ అందలేదు. దీంతో నెటిజన్లు అసంతృప్తి చెందారు. టోర్నీ ఆసాంతం ఆడిన ప్లేయర్‌కు మెడల్ ఇస్తే బాగుండేది అన్న వాదనలు వినిపించాయి. అయితే తనకు కూడా ఐసీసీ వరల్డ్‌కప్ విన్నర్ మెడల్ రానున్నట్లు ప్రతీక తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఐసీసీ ఛైర్మన్ జైషా చొరవతో తనకు మెడల్ లభించనున్నట్లు చెప్పింది. అలాగే ఇటీవల ప్రధాని మోదీతో మీటింగ్‌లో తాను మెడల్ ధరించి కనిపించింది. దీంతో ఆమెకు మెడల్ వచ్చేసిందేమో అని అంతా అనుకున్నారు. కొంతమంది మాత్రం అది టీమ్‌మేట్ అమన్‌జోత్ కౌర్ మెడల్ అని పోస్టులు షేర్ చేశారు. కానీ, ఈ మెడల్ సపోర్టింగ్ స్టాఫ్ మెంబర్‌ది అని ప్రతీక తాజా ఇంటర్వ్యూలో పేర్కొంది. 'ఈ విషయంలో ఛైర్మన్ జై షా చొరవ తీసుకున్నారు. నాకు మెడల్ తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మా మేనేజర్‌కు మెసేజ్ పంపారు. అలా ఎట్టకేలకు నేను నా మెడల్‌ను పొందబోతున్నాను. ప్రస్తుతం సపోర్టింగ్ స్టాఫ్ మెడల్ ఇచ్చారు. ఈ మెడల్‌ను తొలిసారి చూడగానే ఎమోషనల్ అయిపోయా, కళ్లలో నీళ్లు తిరిగాయి. నా మెడల్ రావడానికి కొంచెం టైమ్ పట్టొచ్చు. త్వరలోనే నేను దాన్ని అందుకుంటాను' అని ప్రతీకా రావల్ వెల్లడించింది.కాగా, ఈ టోర్నమెంట్‌లో ప్రతీకా రావల్, స్మృతి మంధానతో కలిసి ఓపెనర్‌గా ఆడింది. ఆమె 6 ఇన్నింగ్స్‌లలోనే 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీ సహా 308 పరుగులు చేసింది. మొత్తం 37 ఫోర్లు, 4 సిక్సర్లు కొట్టింది. ఆమె అత్యధిక స్కోరు 122. దీంతో టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో బ్యాటర్‌గా నిలిచింది. ఇక భారత్‌లో స్మృతి తర్వాత ఎక్కువ పరుగులు బాదింది ప్రతీకనే. అయితే బంగ్లాదేశ్‌తో లీగ్ చివరి మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా మోకాలికి తీవ్ర గాయమైంది. దీంతో ఆమె జట్టుకు దూరమైంది. అయినా ఫైనల్ మ్యాచ్‌కు ప్రతీక స్టేడియానికి వచ్చింది. డగౌట్ నుంచే టీమ్‌ఇండియా ప్లేయర్లను ప్రోత్సహించింది.రీసెంట్‌గా దిల్లీలో మోదీను కలిసిన టీమ్‌ఇండియా జట్టులో ప్రతీక కూడా ఉంది. నడవలేని స్థితిలో ఉన్న ఆమె ప్రధాని దగ్గరకు వీల్ ఛైర్‌లోనే వెళ్లింది. ఇక స్నాక్స్ టైమ్‌లో ఆమె నడవలేదని గుర్తించిన మోదీ, స్వయంగా ఆమెకు ఫుడ్ అందించారు. ఇది అక్కడున్న వాళ్లందరినీ ఆకట్టుకుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## ఆస్ట్రేలియాపై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్

### జస్‌ప్రీత్ బుమ్రాకు అరుదైన ఘనత



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో ఆస్ట్రేలియాపై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. నవంబర్ 6న క్వీన్స్‌లాండ్ వేదికగా ఆసీస్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో ఓ వికెట్ పడగొట్టడం ద్వారా బుమ్రా ఈ ఘనత అందుకున్నాడు. ఈ క్రమంలో అతడు పాకిస్తాన్ మాజీ స్పిన్నర్ సయీద్ అజ్మల్ ను అధిగమించాడు.ఆసీస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌ల్లో అజ్మల్ 11 ఇన్నింగ్స్‌ల్లో 19 వికెట్లు తీశాడు. ఇక బుమ్రా 17 ఇన్నింగ్స్‌ల్లో 20 వికెట్లు సాదించాడు. ఈ జాబితాలో వీరిద్దరి తరువాతి స్థానాల్లో పాక్ ఆటగాడు మహ్మద్ అమీర్, న్యూజిలాండ్ స్పిన్నర్ మిచెల్ సాంట్నర్ ఉన్నారు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46), అభిషేక్ శర్మ (28), శివమ్ దూబె (22), అక్షర్ పటేల్ (21 నాటౌట్) రాణించారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు.అనంతరం 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30), మాథ్యూ షార్ట్ (25)లు పర్వాలేనిపించగా.. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. టీమ్‌ఇండియా బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు, అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రాలు తలా ఓ వికెట్ పడగొట్టారు.

**టీ20ల్లో ఆసీస్ పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు వీరే..**

1. జస్‌ప్రీత్ బుమ్రా (భారత్)- 20 వికెట్లు (17 ఇన్నింగ్స్‌ల్లో)
2. సయీద్ అజ్మల్ (పాకిస్తాన్) - 19 వికెట్లు (11 ఇన్నింగ్స్‌ల్లో)
3. మహ్మద్ అమీర్ (పాకిస్తాన్) - 17 వికెట్లు (10 ఇన్నింగ్స్‌ల్లో)
4. మిచెల్ సాంట్నర్ (న్యూజిలాండ్) - 17 వికెట్లు (12 ఇన్నింగ్స్‌ల్లో )



## చరిత్ర సృష్టించిన ఆర్చర్ శీతల్ దేవీ

ఒలింపిక్ మెడల్ విన్నర్, భారత స్టార్ పారా ఆర్చర్ శీతల్ దేవి కెరీర్‌లో మరో మైలురాయిని సాధించింది. ఇటీవల జాతీయ ట్రయల్స్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత, జెడ్డాలో జరగనున్న ఆసియా కప్ స్టేజ్- 3 పోటీలకు శీతల్ ఎంపికైంది. అయితే ఈ పోటీలో ఆమె, శారీరకంగా ఫిట్? గా ఉన్న అథ్లెట్లను ఎదుర్కోనుండడం విశేషం. సౌదీ అరేబియా జెడ్డా వేదికగా వచ్చే నెలలో వివిధ ఈవెంట్లలో స్టేజ్- 3 పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు శీతల్ దేవి, శారీరక సామర్థ్యం ఉన్న జూనియర్ జట్టుకు ఎంపికైంది. ఈ జట్టులో పారా అథ్లెట్ అయిన శీతల్ చోటు దక్కించుకోవడం చరిత్రాత్మకం. శారీరక సామర్థ్యం ఉన్న జూనియర్ జట్టుకు ఎంపికైన మొదటి భారతీయ పారా ఆర్చర్‌గా కూడా ఆమె ఘనత సాధించింది. ఈ మేరకు శీతల్ సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తం చేసింది. "నేను విలు విద్య ప్రారంభించినప్పుడు, నాకు ఒక కల వచ్చింది. ఏదో ఒక రోజు నేను ఉత్తమ ఆర్చర్లతో పోటీ పడాలనుకున్నాను. నేను నా శాయశక్తులా ప్రయత్నించాను. కానీ, నేను నా కలను ఎప్పుడూ వదులుకోలేదు. ప్రతి ఓటమి నుంచి నేను పాఠాలు నేర్చుకున్నాను. ఫలితంగా ఈ రోజు నా కల నిజమైంది" అని శీతల్ దేవీ పోస్టులో రాసుకొచ్చింది. హరియాణాలోని సోనిపట్‌లో రీసెంట్?గా జరిగిన జాతీయ ఎంపిక ట్రయల్స్‌లో 18ఏళ్ల శీతల్ పోటీ పడింది. దాదాపు 60 మందికి పైగా ఉత్తమ ఆర్చర్లతో పోటీపడిన ఆమె మూడో స్థానం దక్కించుకుంది. అర్హత రౌండ్‌లో ఆమె మొత్తం 703 పాయింట్లు (352 ం 351) సాధించింది. 15.75 అదనపు పాయింట్లతో తేజల్ మొదటి స్థానం, వైదేహి జాదవ్ 15 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది. 11.75 పాయింట్లతో శీతల్ మూడో స్థానంలో దక్కించుకుంది. మహారాష్ట్రకు చెందిన జ్ఞానేశ్వరి గాధే (11.5) నాలుగో స్థానంలో నిలిచింది.

# బంగ్లాదేశ్ మాజీ సెలెక్టర్ వల్లే కెరీర్ నాశనమైంది



**మంజురుల్ ఇస్లాం నన్ను లైంగికంగా వేధించాడు**

**తన కోరిక తీర్చకపోవడంతోనే అవకాశాలు రాలేదు**

**బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ సంచలన ఆరోపణలు**

బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ జహనారా ఆలమ్ సంచలన ఆరోపణలు చేసింది. బంగ్లాదేశ్ మాజీ సెలెక్టర్ మంజురుల్ ఇస్లాం తనను లైంగికంగా వేధించాడని ఆరోపించింది. ఆయన కోరిక తీర్చకపోవడంతోనే తన కెరీర్ నాశనమైందని చెప్పుకొచ్చింది. ఓ యూట్యూబ్ ఛానెల్ వేదికగా జహనారా ఆలమ్ చేసిన ఈ వ్యాఖ్యలు బంగ్లాదేశ్ క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టించింది.'బంగ్లాదేశ్ క్రికెటర్‌గా నేను ఒకసారి కాదు.. చాలా సార్లు అసభ్యకరమైన ప్రతిపాదనలు ఎదుర్కొన్నా. మేం జట్టులో ఉన్నప్పుడు చాలా విషయాల గురించి మాట్లాడలేం. నిరసన కూడా తెలియజేసే అవకాశం ఉండదు. బంగ్లాదేశ్ బోర్డ్‌లోని చాలామంది సీనియర్ అధికారుల మద్దతు కోరడానికి ప్రయత్నించాను. మహిళా కమిటీ ఛైర్‌పర్సన్ నాదెల్ చౌదరి, బీసీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నిజాముద్దీన్ చౌదరి దృష్టికి కూడా తీసుకెళ్లా. కానీ ఎలాంటి ఫలితం దక్కలేదు. రెండో ప్రతిపాదన 2022 ప్రపంచకప్ సమయంలో మంజు భాయ్ లైంగికంగా వేధించాడు. ఈ విషయాన్ని బోర్డు దృష్టికి కూడా తీసుకెళ్లాను. అయితే వారు తాత్కలిక పరిష్కారాన్ని చూపేవారు. మా ప్రీ క్యాంప్ సమయంలో మంజురుల్ ఇస్లామ్ అసభ్యకరంగా తాకేవాడు. ఇతర మహిళా క్రికెటర్లతోనూ అతను ఇలాగే వ్యవహరించేవాడు. షేక్ హ్యాండ్ సమయంలోనూ అనుచితంగా ప్రవర్తించేవాడు. నా నెలసరి గురించి కూడా ఇబ్బందికరమైన ప్రశ్నలు వేసేవాడు.'అని జహనారా ఆలమ్ చెప్పుకొచ్చింది. బంగ్లాదేశ్ మహిళా కెప్టెన్.. యువ ప్లేయర్లపై చేయి చేసుకుంటుందని కూడా జహనారా ఆరోపించింది. ఈ ఆరోపణలను మంజురుల్ ఇస్లాంతో పాటు బీసీబీ ఖండించింది. జహనారా ఆలమ్ మానసిక స్థితి బాలేక గతంలో ఆటకు బ్రేక్ ఇచ్చిందని గుర్తు చేసింది. అయితే ఈ లైంగిక ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని పేర్కొంది.






## రాజమౌళి మార్క్ విలన్.. భయపెడుతున్న 'కుంభ' ఫస్ట్ లుక్!

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంబినేషన్ ఎస్.ఎస్. రాజమౌళి-సూపర్ స్టార్ మహేశ్ బాబు. వీరిద్దరి కలయికలో రాబోతున్న భారీ చిత్రం 'ఎస్ఎస్ఎంబీ29' (వర్కింగ్ టైటిల్) నుంచి ఓ క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ 'కుంభ' అనే పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన లుక్ అత్యంత క్రూరంగా, భయంకరంగా ఉంది. దీన్ని బట్టి చూస్తే, ఈ చిత్రంలో మహేశ్ బాబుకు దీటైన ప్రతినాయకుడిగా పృథ్వీరాజ్ నటించనున్నట్లు స్పష్టమవుతోంది. ఆయన పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఫస్ట్ లుక్‌తోనే రాజమౌళి చెప్పకనే చెప్పారు. ఈ నెల 15న ఈ సినిమాకు సంబంధించి 'గ్లోబ్ ట్రాటర్' పేరుతో ఓ భారీ ఈవెంట్‌ను నిర్వహించడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ ఈవెంట్‌లో సినిమా టైటిల్ లేదా ఇతర వివరాలు వెల్లడిస్తారని అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఆ ఈవెంట్‌కు ముందే ఇలా సడన్‌గా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి రాజమౌళి అందరికీ పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ ఒక్క లుక్‌తో సినిమాపై ఉన్న అంచనాలు రెట్టింపయ్యాయి.

## 'పెద్ది' నుంచి 'చికిరి' సాంగ్ వచ్చేసింది..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' నుంచి అభిమానులకు అదిరిపోయే ట్రీట్ అందింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'చికిరి చికిరి' పాట పూర్తి వీడియోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. కేవలం లిరికల్ వీడియో కాకుండా నేరుగా పూర్తి వీడియో సాంగ్‌ను విడుదల చేయడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈ పాటలో రామ్ చరణ్ వేసిన హుక్ స్టెప్స్ సింప్లీ సూపర్బ్ అనే చెప్పాలి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో రామ్ చరణ్ 'పెద్ది' అనే పాత్రలో కనిపించనుండగా, ఆయన సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా విడుదలైన పాటలో, తన ప్రేయసి 'చికిరి'ని ఊహించుకుంటూ 'పెద్ది' కొండ అంచున నిలబడి నృత్యం చేసే సన్నివేశాలను అద్భుతంగా చిత్రీకరించారు. "ఆ చంద్రుల్లో ముక్క జారిందే దీనక్క... నా ఒళ్లంతా ఆడిందే తైతక్కా" అంటూ సాగే సాహిత్యం మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. సాధారణ ఫ్యాంటు, షర్టు ధరించి మెడలో కర్చీఫ్ కట్టుకుని చరణ్ వేసిన సిగ్నేచర్ స్టెప్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం పాటకు ప్రాణం పోసింది. మోహిత్ చౌహాన్ గాత్రం ఆకట్టుకుంది. "కాటుక అక్కర్లేని కళ్లు... అలంకరణ అక్కర్లేని అరుదైన నా చికిరి" వంటి పంక్తులు సాహిత్యం విలువలను చాటిచెబుతున్నాయి. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు, మీర్జాపూర్ ఫేం దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.

## అనసూయ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్!?

ఒక్కసారిగా అనసూయ మళ్ళీ హాట్ టాపిక్ అయింది. అందుకు ప్రధాన కారణం ఓ వీడియో సాంగ్. ప్రభుదేవా, రాయ్ లక్ష్మి, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వోల్ఫ్' మళ్లీ వార్తల్లో నిలిచింది. 2023 ఆగస్టులో టీజర్‌ను విడుదల చేసిన ఈ చిత్ర బృందం, ఇన్నాళ్ల విరామం తర్వాత తాజాగా ఓ కొత్త అప్డేట్ ఇచ్చింది. తాజాగా విడుదలైన "సాసా సాసా" అనే తమిళ లిరికల్ వీడియో సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పాటలో ప్రభుదేవా తన సొగసైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకుంటూ కనిపిస్తారు. ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న హీరో జీవితంలో ముగ్గురు అందమైన యువతులు ఒక్కొక్కరిగా ప్రవేశించడం, వారంతా చాటుగా మొబైల్‌లో వీడియోలు తీయడం, హీరోను ఆటపట్టించడం వంటి రొమాంటిక్ సన్నివేశాల మధ్య ఈ పాట సాగుతుంది. మెలోడీకి తోడు స్టైలిష్ విజువల్స్, ప్రభుదేవా ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్‌గా మారాయి. ఇప్పటికే ఈ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్ యువతలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రెజెంటేషన్‌లో ఉన్న క్లాస్ టచ్, సంగీతంలో ఉన్న మోడర్న్ బీట్‌లు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. అయితే అనసూయ భరద్వాజ్ ఇలాంటి సాంగ్‌లో నటించడం కొంతమందిని ఆశ్చర్యపరిచింది. ఆమె ఓ తాంత్రికురాలి పాత్రలో కనిపించబోతున్నారని, ఆ రోల్ హర్రర్%-%రోమాన్స్ మిక్స్‌గా ఉంటుందని సమాచారం. అయినా, నెటిజన్లు "ఇలాంటి పాత్రలో అనసూయ ఎందుకు నటించింది?" అంటూ సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది ఆమెపై వ్యంగ్యంగా ట్వీట్లు చేస్తుండగా, మరికొందరు మాత్రం ఆమె కొత్త ప్రయోగాన్ని మెచ్చుకుంటున్నారు. ఏదేమైనా, "సాసా సాసా" పాటతో ఈ సినిమా మీద మళ్లీ చర్చ మొదలైంది. వినూ వెంకటేష్ దర్శకత్వంలో రూపొందిన 'వోల్ఫ్' చిత్రం ప్రభుదేవా కెరీర్‌లో 60వ సినిమాగా నిలవబోతోంది. సందేశ్ నాగరాజు, సందేశ్ ఎన్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం త్వరలోనే తమిళంతో పాటు తెలుగు మరియు ఇతర భాషల్లో విడుదల కానుంది.



## భూత వేటగాడిగా ఆకట్టుకున్న సుధీర్ బాబు

సుదీర్ బాబు, సొనాక్షి సిన్హా నటించిన 'జటాధర' సినిమాపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ధన పిశాచిని పాత్రలో సొనాక్షి చేసిన నటన ఈ చిత్రానికి ప్రధాన హైలైట్‌గా నిలిచిందని ప్రేక్షకులు అంటున్నారు. భూత వేటగాడిగా సుదీర్ బాబు తీవ్రతతో కూడిన ప్రదర్శనను అందించి ఆకట్టుకున్నారు. కథలో పౌరాణికత, భావోద్వేగం, భయం సమతూకంగా మిళితమైందని, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా వాతావరణాన్ని మరింత బలవంతం చేసిందని స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. సినిమా పూర్తయ్యాక కూడా కథ ఇమేజ్ మైండ్‌లో నిలిచిపోతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. థియేటర్‌లో చూస్తూనే ఈ అనుభూతిను ఎక్స్‌పీరియన్స్ చేయగలరని అంటున్నారు. సుధీర్ బాబు హీరోగా, బాలీవుడ్ బ్యూటీ సొనాక్షి సిన్హా కీలక పాత్రలో నటించిన సూపర్ నేచురల్ మైథలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ' జటాధర '. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ చిత్రం తెలుగు, హిందీ భాషల్లో శుక్రవారం (నవంబర్ 7) ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఘోస్ట్ హంటింగ్, బ్లాక్ మ్యాజిక్, మైథలాజికల్ ఎలిమెంట్స్ అన్నీ కలగలిపి ఈ చిత్రాన్ని తీసినట్లు ప్రమోషన్లలో మేకర్స్ చెబుతూ వచ్చారు. సుధీర్‌బాబు నటన బ్యాలెన్స్‌గా ఉంది. ఆయనకు, సొనాక్షి మధ్య వచ్చే సీన్లు స్క్రీన్‌పై ఎనర్జీతో నిండిపోయాయి. ఈ కథ 'భక్తి - శక్తి' మధ్య జరిగే పోరును లోతుగా చూపించింది. సినిమా చూస్తున్నప్పుడు కనీసం ఒక్క క్షణం కూడా దృష్టి మళ్లించడం కష్టమే. 'జటాధర' సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను కట్టిపడేసే అనుభవాన్ని ఇస్తుంది. సొనాక్షి సిన్హా పోషించిన 'ధన పిశాచి' పాత్ర ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇప్పటివరకు చేసిన పాత్రల్లో ఒక అత్యంత ప్రభావవంతమైన పాత్రగా నిలుస్తుంది. రొమాంటిక్ పాత్రల నుండి డార్క్ హారర్ పాత్రకి ఆమె తీసుకున్న ఛేంజ్ స్క్రీన్‌పై అద్భుతంగా కనిపించింది. ధన పిశాచిగా సొనాక్షి, భూత వేటగాడిగా సుధీర్‌బాబు పోటాపోటీగా నటించి గూస్‌బంప్స్ తెప్పించారు. సుధీర్‌బాబు లుక్, యాక్టింగ్ మెప్పించేలా ఉంది. స్క్రీన్‌ప్లే టైట్‌గా ఉంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకుల్ని భయపెడుతూ హారర్ వాతావరణాన్ని మరింత వేడెక్కించేలా ఉంది. బ్లాక్ మ్యాజిక్‌పై సందేశాన్ని చూపించినా ఎక్కడా బోర్ కొడుతున్నట్లు అనిపించదు. మొత్తానికి, 'జటాధర' థియేటర్‌లో చూడటానికి పర్ఫెక్ట్ మూవీ. ఈ సినిమా కేవలం హారర్ మాత్రమే కాదు.. మనుషుల మనసుల్లో పాతుకుపోయిన లోభం, ఆశ, ధర్మం, న్యాయం లాంటి భావాలను తాకుతుంది. కథనం సహజంగా ఉంటుంది. సినిమా చూసిన తర్వాత కూడా దాని ప్రభావం మనసుని వెంటాడుతూ ఉంటుంది. పౌరాణికం, భావోద్వేగం, హారర్ ఈ మూడింటినీ అద్భుతంగా మిళితం చేసిన చిత్రం ఇది. లోభం వర్సెస్ త్యాగం అనే అంశం బలంగా తాకుతుంది. సొనాక్షి సిన్హాకి చాలాకాలం పాటు గుర్తుండిపోయే పాత్ర ఇది. ఈ సినిమాను భారీ బడ్జెట్, హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో తెరకెక్కించినందుకు మేకర్స్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. దర్శకులు వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ భారతీయ ఆధ్యాత్మికత, పౌరాణికతను ఆధునిక హారర్ షేడ్‌లో చూపించారని కొనియాడుతున్నారు. మొదటి ఫ్రేమ్ నుంచే సినిమాలో టెన్షన్ పెరిగిపోతుందని,. సుధీర్ బాబు పోషించిన 'శివ' పాత్ర శాపం, 'ధన పిశాచిని'తో అనుబంధమైన రహస్యాలను అన్వేషించే గమనంలో సాగిందని చెబుతున్నారు. క్లైమాక్స్‌లో సుధీర్ బాబు ప్రదర్శన కెరీర్ బెస్ట్‌గా నిలిచిందని అంటున్నారు. సొనాక్షి యాక్టింగ్ భయంకరంగా, ఆకర్షణీయంగా, చెరగని ముద్ర వేసిందని చెబుతున్నారు. బీజీఎం, విజువల్ ఎఫెక్ట్స్, ప్రొడక్షన్ డిజైన్ అన్నీ టాప్ క్లాస్‌గా ఉన్నాయని ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తానికి 'జటాధర' సూపర్ నేచురల్ యాక్షన్ థ్రిల్లర్‌తో తెలుగు సినిమాల్లో ప్రత్యేక స్థానం దక్కించుకోవడం ఖాయమని చూసిన వారు చెబుతున్నారు. చాలామంది నెటిజన్లు ఈ చిత్రానికి ఐదుకు గాను నాలుగు పాయింట్లు ఇస్తూ సూపర్ బ్లాక్‌బస్టర్ అంటూ తెగ పొగిడేస్తున్నారు. మొత్తానికి సుధీర్‌బాబు చాలాకాలం తర్వాత బ్లాక్‌బస్టర్ అందుకున్నాడని కామెంట్లు చేస్తున్నారు.




Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
8 నవంబర్ 2025


# ఘనంగా వందే మాతరం సామూహిక గీతాలాపన





**నేటి సాక్షి మహబూబాబా ద్ నరసింహుల పేట( భూక్యా రవి నాయక్) నవంబర్ 7** :మహబూబాబాద్: మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గీతం "వందే మాతరం" 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సామూహిక గీతాలాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ ఆధ్వర్యంలో గీతాలాపన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, హార్టికల్చర్ అధికారి మరియన్నా, బీసీ, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మైన్స్ ఏడి వెంకటరమణ, టీఎన్జీవోస్ జేఏసీ చైర్మన్ వడ్డబోయిన శ్రీనివాస్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మెప్మా విజయ, విజయ కుమారి, మురళి, ఆర్.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కొప్పు ప్రసాద్, సక్కుబాయి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగిసిన అనంతరం అధికారులు "వందే మాతరం" గీతం ప్రాముఖ్యతను వివరించి, దేశభక్తి భావాన్ని ప్రతి ఒక్కరులో మేల్కొలిపేలా ఉండాలని సూచించారు.

# కమీషనర్ కారుకు..'డ్రైవర్ కావలెనంట'.!?




నేటి సాక్షి

## కమీషనర్ సార్..మీరు వాడే కారు వివరాలు కావాలి.!

- మాకు అనుమానంగా ఉందంటూ.. ఆర్టీఐ కింద దరఖాస్తు చేసుకున్న యువకుడు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవిందర్ గౌడ్ వ్యవహారశైలీపై మాకు అనుమానంగా ఉంది..వివిధ అంశాలపై మేం ఎన్నిసార్లు ఆర్టీఐ కింద దరఖాస్తు చేసుకున్నా..'థర్డ్ పార్టీ' అని..చేతులు దులిపేసుకునేలాంటి 'మొక్కుబడి' సమాధానాలు ఇస్తున్నరని..ఆయన వాడే 'వెన్యూ వైట్ కలర్ కారు' వివరాలు..అతని డ్రైవర్ గురించి కోరుట్లకు చెందిన ఒక యువకుడు 'సమాచారు హక్కు చట్టం' కింద మంగళవారం దరఖాస్తు చేసుకున్నారు.ఈ వ్యవహారం పట్టణంలో చర్చానీయాంశమైంది. గత జూన్ నెల 27 నుంచి మీరు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి.. ప్రజావసరాల కోసం వాడుతున్న 'వెన్యూ వైట్ కలర్ కారు'కు సంబంధించిన వివరాలు కావాలని కోరుట్ల పట్టణానికి చెందిన కట్కం.చంద్రశేఖర్ ఆర్టీఐ కింద దరఖాస్తు చేసుకున్నారు.ఆయన వాడుతున్న కారు ప్రభుత్వ వాహనమా.? మీ స్వంత వాహనమా.? లేక కాంట్రాక్టు వాహనమా.? ఆ కారుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ నెంబర్..దాని యజమాని వివరాలు కావాలని ఆ దరఖాస్తులో కోరారు. అలాగే.. మీరు వాడుతున్న కారు డ్రైవర్ సానిటరీ వర్కరా.? లేక కాంట్రాక్టు టెండర్ కు సంబంధించిన వ్యక్తా.? అతని పూర్తి వివరాలు కావాలని..వీటితో పాటు ఆ డ్రైవర్ జీత-భత్యాల గురించిన వివరాలు కావాలని చంద్రశేఖర్ ఆ దరఖాస్తులో కోరారు.ఇప్పుడు కమిషనర్ ఎలాంటి వివరాలు ఇస్తారో.? సరైన వివరాలు ఇస్తారో.? లేక ఇది కూడా 'థర్డ్ పార్టీ'అనో.. 'ఇవ్వకూడని' వివరాలనో ఎప్పటిలాగే చేతులు దులుపుకుంటారో వేచిచూడాల్సిందే.!

- తన కారు'లో పెట్టుకున్న 'కమీషనర్' బోర్డు తొలగింపు.!
- నిన్న-మొన్నటి దాకా ఆయన కారు నడిపిన 'డ్రైవర్' ఎవరన్నట్టు.?
- 'నేటి సాక్షి' ఎఫెక్ట్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మున్సిపల్ కమీషనర్ సార్ కు చెందిన కారును నడిపేందుకు ఒక 'డ్రైవర్' కావలెనంట.! అని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఈ సమాచారం చక్కర్లు కొడుతోంది.! ఎందుకంటే 'నిన్న-మొన్నటి' దాకా ఆయన కారుకు డ్రైవర్ గా పనిచేసిన అతను ఎందుచేతనో తప్పుకున్నట్టు ముచ్చటించుకుంటున్నారు.! ఇదే క్రమంలో 'కమీషనర్' వాడుతున్న కారులోంచి 'కమీషనర్' బోర్డును కూడా తొలగించడం 'చర్చానీయాంశమైంది'.!

### 'నేటి సాక్షి' ఎఫెక్ట్.!

ఇది ఖచ్చితంగా 'నేటి సాక్షి' ఎఫెక్ట్ అని ముచ్చటించుకుంటున్నారు.! కోరుట్ల పట్టణానికి చెందిన 'కట్కం.చంద్రశేఖర్' ( జూనియర్ కేసిఆర్ ) కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వాడుతున్న కారు వివరాలు కావాలని కోరుతూ..'సమాచార హక్కు' చట్టం కింద దరఖాస్తు చేసుకున్నారు.ఆ కారు ఎవరిది.? దాని యజమాని వివరాలు.? కారు రిజిస్ట్రేషన్ నెంబర్..ఆ కారు నడుపుతున్న డ్రైవర్ 'శానిటేషన్' సెక్షన్ లో పనిచేసే అతనికే ఈ 'డ్రైవింగ్' బాధ్యతలు అప్పగించారా.? అంటూ ఆయన 'సమాచార హక్కు' చట్టం కింద దరఖాస్తు చేసుకున్నారు. కాగా..ఈ విషయాన్ని 'నేటి సాక్షి' దినపత్రిక 'కమీషనర్ సార్..మీ కారు వివరాలు కావాలి'.! అన్న శీర్షికన గురువారం వెలుగులోకి తెచ్చింది.! దీంతో కమీషనర్ వెంటనే స్పందించి..తన కారులోంచి 'కమీషనర్' బోర్డును తొలగించడంతోపాటు..'నిన్న-మొన్నటి' డ్రైవర్ నూ తొలగించినట్లు సమాచారం.! అదే విధంగా తన కారును నడిపేందుకు అర్జంట్ గా ఒక 'డ్రైవర్'ను వెతికి పెట్టమని మున్సిపల్ సిబ్బందికి చెప్పినట్టు తెలిసింది.! అయితే.. కమీషనర్ పక్కనబెట్టిన 'డ్రైవర్' ఎవరన్నట్టు.? అతను సానిటరీ సెక్షన్ కు చెందిన వారేనా.? మరి అతనికి రెండు జీతాలు ఇస్తారా.? ఇచ్చారా.? లేక 'సానిటరీ' సిబ్బందిలోని వ్యక్తిని డ్రైవర్ గా వాడుకుంటే



..మరి ఆ 'జీతం' ఏమైనట్టు.? ఇంతకీ ఇప్పుడు వాడుతున్న కారు ఎవరిది.? ఏ కమీషనర్ కైనా ప్రభుత్వం ఇచ్చే కారు ఇదేనా.? ఇంకా వేరేదేదైనా ఉ ందా.? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు 'సమాచార హక్కు' చట్టం కింద చేసుకున్న దరఖాస్తుకు 'రిప్లై'లో చెబుతారు కావొచ్చని చర్చ జరుగుతోంది.!

# ఇసుక ట్రాక్టర్ల దూకుడు!

## పర్మిషన్లు లేకుండా, లైసెన్స్ లేని డ్రైవర్ల దౌర్జన్యం౹ "ఇందిరమ్మ గృహాల పేరిట దోపిడి" అంటూ ప్రజల ఆవేదన



**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట (భూక్యా రవి నాయక్) నవంబర్ 7 :** నరసింహులపేట:మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండలంలో ఇసుక దందా రోజురోజుకూ పెరుగుతోంది. కౌసల్యాదేవిపల్లి గ్రామ శివారులోని ఆకేరు వాగు నుండి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తవ్వి రవాణా చేస్తున్నారు.పర్మిషన్లు లేకుండా, లైసెన్సు లేని డ్రైవర్లు ట్రాక్టర్లతో ఎటు పడితే అటు దూసుకుపోతుండడంతో స్థానిక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు తమ పంట పొలాలకు నీరు అందించేందుకు వేసిన పైపు లైన్లు ట్రాక్టర్లు తొక్కేయడంతో పగిలిపోతున్నాయని ఆకేరు పరివాహక ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."ఇందిరమ్మ గృహాల పేరిట ఇసుక దోపిడి జరుగుతోంది. మాకు పంటలు దెబ్బతింటున్నాయి, పైపు లైన్లు పగిలిపోతున్నాయి. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు" అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ఆవేదనను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జగనన్నను కలసిన విద్యార్థి నాయకులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తోపాటు చంద్రగిరి నియోజకవర్గం వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని .కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ప్రసాదం అందజేశారు కేంద్ర కార్యాలయంలో జగన్ మోహన్ రెడ్డిని కలిసి విద్యార్థుల సమస్యలపై విన్నవించారు.విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని వివరించారు .కూటమి ప్రభుత్వ నిర్ణయాలతో విద్యార్థులు, నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

# వందేమాతరం' దేశభక్తి స్ఫూర్తికి ప్రతీక

- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్
- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సామూహిక గీతాలాపన



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** అఖండ భారతావనికి స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

### ఎస్పీతో కలిసి వందేమాతరం ఆలాపన

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది దేశభక్తి ఉత్సాహంతో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. కార్యాలయం ఆవరణ దేశభక్తి నినాదాలతో మార్మోగింది.

### జాతీయ స్ఫూర్తికి ప్రేరణ: ఎస్పీ అశోక్ కుమార్

ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. 'వందేమాతరం' మన స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన శక్తివంతమైన గేయం. ఈ గీతం ద్వారా స్వాతంత్ర్య సమరయోధులు ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించారు. ప్రతి భారతీయుడు ఈ గేయం యొక్క చరిత్రను తెలుసుకుని గౌరవంతో గానం చేయాల'ని అన్నారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా..'వందేమాతరం' 150వ వార్షికోత్సవం

## చిలుకూరు పోలీసు వారి ఆధ్వర్యంలో



**నేటి సాక్షి -చిలుకూరు మండలం :** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో అధికారులతో కలిసి 'వందేమాతరం' ఆలాపన ఉద్యోగులు సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.దేశభక్తిని నింపిన గీతం: "వందేమాతరం స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయుల హృదయాల్లో దేశభక్తి జ్యోతి వెలిగించింది. ఆ గేయానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణెం విడుదల చేయడం గర్వకారణం," అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో సామూహికంగా వందేమాతరం గీతాలాపన జరుగుతోందని .. ఎస్సై సురేష్ రెడ్డి తెలిపారు.ఆవరణ మొత్తం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. అధికారులు, సిబ్బంది దేశ జెండాకు వందనం చేస్తూ వందేమాతరం గీతం ఆలపించారు..

# వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే

- వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ లక్ష్మీ రెడ్యానాయక్



**నేటి సాక్షి మహబూబాబాద్ 7 నరసింహుల పేట (భూక్యా రవి నాయక్) నవంబర్ 7 :** మహబూబాబా ద్ జిల్లాలో మరిపెడ మండలంతండా ధర్మారం గ్రామానికి చెందిన గుగులోత్ పావనిటీటు రణధీర్ నాయక్ తమ్ముడు ఉదయ్ కిరణ్ – మంజులల వివాహం ఘనంగా జరిగింది. శుభవివాహ వేడుక జి.హెచ్. ఫంక్షన్ హాల్, చింతపల్లిలో వైభవంగా నిర్వహించబడింది. సందర్భానికి హాజరైన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ లక్ష్మీ రెడ్యానాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు డిఎస్ నిత్యా రవిచంద్ర , డిఎస్ సుష్మ రాజేంద్రప్రసాద్ , మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న , మాజీ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు , గుగులోత్ వెంకన్న (బుల్లెట్) , గుగులోత్ మంగీలాల్ , గుగులోత్ ఆనంద్ , డిఎస్ వీరన్న తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు, స్నేహితులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వేడుకను విజయవంతం చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శనివారం
8 నవంబర్ 2025

# జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండా సిహెచ్ యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా.. 282 బూత్ లో పలు కాలనీలోని ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా.. మహేశ్వరం నియోజకవర్గం నాయకులు పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ నాయకులు బిసి సెల్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు బొల్లు కుమార్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు మహేశ్వరం నియోజకవర్గం నడుకుడా శివ, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్, మాణిక్యము కూడా మాజీ ఎంపీటీసీ వడ్డేమోని దాసు, మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, తోపాటు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# మరికల్ మండలంలో కల్తీకల్లు నివారించాలంటూ.....

## మరికల్ తాసిల్దార్ కు సిపిఐ వినతి



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 7 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలంలోని వివిధ గ్రామాలలో కల్తీకల్లు జోరుగా కొనసాగుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటూ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మరికల్ మండల తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఏ నారంపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ మాట్లాడుతూ మరికల్ మండలంలో ప్రతి గ్రామంలో కల్తీకల్లు జోరుగా కొనసాగుతుందన్నారు. కల్తీ కల్లు తాగడం వల్ల ప్రజల అనారోగ్య పాలకు గురవుతున్నారని ఆయన వివరించారు. మరికల్ మండలంలోని మాధవరం వెళ్లే రహదారిలో ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారన్నారు. సంబంధిత శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆయన వివరించారు. మాధవరం వెళ్లే రహదారిలో ఏర్పాటు చేస్తున్న కల్తీకల్లు తయారీని వెంటనే నిలిపి వేయాలన్నారు. మరికెల్లో తయారు చేసే కల్తీకల్లు పై విచ్చలవిడిగా అధిక రేట్లు విక్రయిస్తున్నారన్నారు. అధికారుల స్పందించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలోని ఇంద్ర గాంధీ చౌరస్తాలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం మరికల్ మండల తాసిల్దార్ కు సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో 'వందేమాతరం' గేయం ఆలాపన

## దేశభక్తి స్ఫూర్తికి నిదర్శనం - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమం



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** 'వందేమాతరం' జాతీయ గేయం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా 'వందేమాతరం' గేయాన్ని ఆలపించే కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. కమీషనర్ రవిందర్ ఆధ్వర్యంలో..ఈ నేపథ్యంలో కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవిందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది అందరూ పాల్గొని దేశభక్తి స్ఫూర్తిని ప్రతిబింబించే వందేమాతరం గేయాన్ని గానం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..'వందేమాతరం' గీతం మన దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని, ప్రతి భారతీయుడు ఈ గేయాన్ని గౌరవంతో ఆలపించి దేశభక్తిని ఆచరణలో చూపాలని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు జరపడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా..'వందేమాతరం' 150వ వార్షికోత్సవం





- జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో సామూహిక గీతాలాపన
- ఉత్సాహంగా పాల్గొన్న అదనపు కలెక్టర్ లత

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన 'వందేమాతరం' గేయం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.

## అధికారులతో కలిసి 'వందేమాతరం' ఆలాపన

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజగౌడ్ పాల్గొన్నారు. అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

## దేశభక్తిని నింపిన గీతం: అదనపు కలెక్టర్ లత

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ, "వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయుల హృదయాల్లో దేశభక్తి జ్యోతి వెలిగించింది. ఆ గేయానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణెం విడుదల చేయడం గర్వకారణం," అని అన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు గీతాలాపన

రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో సామూహికంగా వందేమాతరం గీతాలాపన జరుగుతోందని అదనపు కలెక్టర్ తెలిపారు.

## కలెక్టరేట్‌లో ఉత్సాహ వాతావరణం

కలెక్టరేట్ ఆవరణ దేశభక్తి నినాదాలతో మార్మోగింది. అధికారులు, సిబ్బంది దేశ జెండాకు వందనం చేస్తూ వందేమాతరం గీతం ఆలపించారు.కాగా..ఈ కార్యక్రమంలో పాలనాధికారి హకీమ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్‌నగర్‌లో ఘనంగా వందేమాతరం 150వ దినోత్సవం




- హెచ్.ఎన్.డి.ఎస్ ఆధ్వర్యంలో సామూహిక గీతాలాపన
- దేశభక్తి స్ఫూర్తితో మిన్నంటిన వేడుకలు

**నేటి సాక్షి - మెట్ పల్లి ( రాధారపు నర్సయ్య ) :** మెట్ పల్లి పట్టణంలో వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా హనుమాన్‌నగర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు, స్థానికులు దేశభక్తి ఉత్సాహంతో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు.

## వందేమాతరం -స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నం

ఈ సందర్భంగా హెచ్.ఎన్.డి.ఎస్ అసోసియేట్ అధ్యక్షులు గుంటుక గంగాధర్ మాట్లాడుతూ..'బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తి నింపిన గేయం వందేమాతరం. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన 'ఆనందమఠ్' నవలలో ఈ గేయం మొదట కనిపించింద'ని తెలిపారు.దేశభక్తిని ప్రతిబింబించే ఈ గేయం ప్రతీ భారతీయుడి మనసును ఉత్తేజపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎన్.డి.ఎస్ గౌరవాధ్యక్షులు ఇల్లేందుల శ్రీనివాస్, అధ్యక్షులు వంగపల్లి రఘుపతి, అసోసియేట్ అధ్యక్షులు గుంటుక గంగాధర్, ప్రధాన కార్యదర్శి గంగుల నందు, ట్రెజరర్ నడికట్ల గంగాధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ వేడుకలో కమిటీ సభ్యులు ద్యావనపల్లి ప్రసాద్, పడిగేల నరేష్, బింగి బాలరాజు, బాస శ్రీహరి, డా. గుంటుక రాజేష్, గొల్లపల్లి సత్యయ్య, పారిపెల్లి రాకేష్, చెర్లపల్లి అంజయ్య గౌడ్, చెర్లపల్లి అశోక్ గౌడ్, మంతెన శ్రీరాములు గౌడ్, రాంపెల్లి నాగభూషణం, సోమా రవి, శంకర్, అల్లకట్టు సత్యనారాయణతో పాటు హనుమాన్‌నగర్ మహిళలు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తిరుపతిలో నూతన నవోదయ విద్యాలయ ఏర్పాటు




- కేంద్రం పరిశీలనలో ఎంపీ గురుమూర్తి ప్రతిపాదన

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి పార్లమెంట్ పరిధిలో జవహర్ నవోదయ విద్యాలయ స్థాపనకు తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తి లేఖకు కేంద్ర విద్యా శాఖ నుండి సానుకూల స్పందన లభించింది. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి పంపిన లేఖలో ఎంపీ ప్రతిపాదనను గుర్తిస్తూ, నవోదయ విద్యాలయ సమితితో చర్చించి విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం, ఒక జిల్లాలో ఇప్పటికే నవోదయ విద్యాలయ ఉన్నచోట కొత్తగా స్థాపించడం సాధ్యం కాదని మంత్రి పేర్కొన్నారు. అయితే 1986-87లోనే తిరుపతి పార్లమెంటు పరిదిలోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నవోదయ విద్యాలయ స్థాపించారని పేర్కొన్నారు. ఇటీవల తిరుపతి జిల్లా ప్రత్యేకంగా ఏర్పడిన నేపథ్యంలో తాజా గణాంకాలను పరిశీలించి తిరుపతి జిల్లాలో కొత్త నవోదయ విద్యాలయ స్థాపనకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపారు. కొత్త నవోదయ విద్యాలయాల ఏర్పాటు సమయంలో తిరుపతి జిల్లాని పరిగణలోకి తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి కేంద్ర విద్యా శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ, తిరుపతి జిల్లాలో నవోదయ విద్యాలయ స్థాపనకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నవోదయ విద్యాలయ స్థాపన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు.

# ఘనంగా 'వందేమాతరం' 150వ దినోత్సవం





- కోరుట్ల శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా 'వందేమాతరం' 150వ దినోత్సవం
- వెల్లివిరిసిన విద్యార్థుల సామూహిక గీతాలాపనతో దేశభక్తి స్ఫూర్తి

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కోరుట్లలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఉదయం 10 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు పాల్గొని దేశభక్తి ఉత్సాహంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దేశభక్తి స్ఫూర్తి నింపిన 'వందేమాతరం'

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ 'బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందే మాతరం గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. ఈ గీతం భారతీయులలో దేశభక్తి జ్వాలలు రగిలించిన చారిత్రాత్మక గేయమ'ని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి భావనను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.

## విద్యార్థుల ఉత్సాహం

సామూహిక గీతాలాపనలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని 'వందేమాతరం' నినాదాలతో పాఠశాల ప్రాంగణాన్ని మార్మోగించారు.ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు వందేమాతరం గేయం యొక్క చారిత్రాత్మక నేపథ్యాన్ని వివరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
8 నవంబర్ 2025


# చంద్రగిరిలో పర్యటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

- అసంపూర్తిగా నిలిచిన ఎమ్మార్వో కార్యాలయ భవనాన్ని పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చంద్రగిరి మండలంలో భాగంగా వచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఫిర్యాదులపై చంద్రగిరి ఎమ్మార్వో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం సమస్యలపై అధికారులు తక్షణం స్పందించి ప్రజలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని అధికారులను ఆయన ఆదేశించారు అదేవిధంగా కోర్టులో ఉన్న భూ సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలన్నారు మండలంలోనీ అన్నిగ్రామాల నుండి వచ్చిన అర్జీలు ఇంటి పట్టాలు, డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలపై అధికారులు పరిష్కరించేందుకు అంకిత భావంతో పనిచేయాలన్నారు ఆర్టీసీ అధికారులపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు రావడంతో పుంగనూరు, తిరుపతి డిపో మేనేజర్లతోఎమ్మెల్యే భేటీ అయ్యారు పల్లెవెలుగు బస్సులు పుంగనూరు, తిరుపతి జాతీయ రహదారిలో వెళుతూన్నాయని వాటిని సర్వీస్ రోడ్లలో ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని సర్వీసు రోడ్ లో వెళ్లి గ్రామాలవద్ద కచ్చితంగానిలపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఆర్టీసీ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు

# నా రాజీనామాకు కారణం 'అదే'.!




- ఎమ్మెల్యే సంజయ్ తెర వెనుక రాజకీయాలు భరించలేకే బయటకు
- మున్సిపల్ భూమి రక్షణకై జేపీసీ ఏర్పాటు చేయాలి
- బీజేపీ నాయకురాలు భోగ శ్రావణి సంచలన వ్యాఖ్యలు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రెస్ మీట్ నిర్వహించారు. పట్టణంలో సంచలనంగా రూ. 100 కోట్ల భూకబ్జా ఆరోపణలపై ఆమె స్పందించారు.

### పెట్రోల్ పంపు వ్యవహారమే రాజీనామాకు కారణం

తాను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్నప్పుడే పెట్రోల్ పంపు భూకబ్జా విషయంలో మాట్లాడితే తనను టార్గెట్ చేశారన్నారు. ఒక దశలో చైర్‌పర్సన్‌గా తన రాజీనామాకు ఈ పెట్రోల్ పంపు వ్యవహారమే కారణమని తెలిపారు. గతంలోనే రెండు మూడు సందర్భాల్లో తన రాజీనామాకు ముందు, ఆ తర్వాత కూడా తాను మున్సిపల్ భూమి కబ్జాతో పాటు పెట్రోల్ పంప్ వ్యవహారం పై మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తావించినట్లు గుర్తు చేశారు.

### డివైడర్ మార్చించి భూమి కబ్జాకు సహకారం

యావర్ రోడ్డు విస్తరణకై తొలి ప్రయత్నంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడుతున్న సందర్భంలో ఐదు ఫీట్లు ఆర్ అండ్ బి ఆఫీస్ సైడ్ అలైన్‌మెంట్ చేయించినట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడితే పెట్రోల్ పంపు విషయం బయటకు వస్తుందనే ఒత్తిడి తీసుకువచ్చారని అన్నారు. ఒక దశలో మొదలుపెట్టిన డివైడర్ నిర్మాణాన్ని సైతం మార్చి కట్టేలా చేసారని వెల్లడించారు.

### నడిరోడ్డుపై నిలబెట్టి ఒత్తిడి చేశారు

కబ్జాలకు పాల్పడిన వారిని కాపాడేందుకు అప్పుడున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నన్ను నడిరోడ్డు పైన నిలబెట్టి 'ఇది మా వ్యక్తిగత విషయం, నువ్వు తలదూర్చకు'అని ఒత్తిడి తీసుకువచ్చారని శ్రావణి పేర్కొన్నారు.'పెట్రోల్ పంపుకు అన్ని అనుమతులు ఉన్నట్లయితే ఆ రోజే నా మీద ఒత్తిడి తీసుకురావడానికి కారణం ఏమిటి?'అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను ఉద్దేశిస్తూ ప్రశ్నించారు. నిజాలు తెలిసి కూడా ఆయన తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

### 'కిబాల పత్రం' ఓ అనుమానాస్పదం

'1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన ముగిసి 1949లో ఇండియన్ స్టాంప్ యాక్ట్ అమల్లోకి వస్తే, 1952లో అసలు అమలులో లేని కిబాల ద్వారా స్థలం కొన్నట్టు ఎలా చెప్పగలుగుతున్నారు?'అని ప్రశ్నించారు. ఈ విషయంలో ఇప్పటికే అధికారులపై రాజకీయ ఒత్తిడి ఉందని, సందేహాస్పదంగా ఉన్న 'కిబాల పత్రా'న్ని అందరి సమక్షంలో ట్రాన్స్‌లేట్ చేయించే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

### మున్సిపల్ రికార్డుల్లో ఆధారాలు లేవు

తాను చైర్‌పర్సన్‌గా ఉన్నప్పుడు ఈ వ్యవహారానికి సంబంధించి ఎలాంటి రికార్డులు మున్సిపల్ కార్యాలయంలో లభించలేదని తెలిపారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి ఇప్పటికైనా ఈ వ్యవహారంపై మాట్లాడడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

### మున్సిపల్ భూమి రక్షణకై జేపీసీ అవసరం

మున్సిపల్ ప్రభుత్వ భూముల రక్షణకై పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక జేపీసీ ఏర్పాటు చేయాలని శ్రావణి సూచించారు. ప్రజల ఆస్తి ప్రజలకు చెందేలా చేయాలని, ఇందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారం ఉంటుందని తెలిపారు.

### ఎంపీ తెచ్చిన ఫండ్స్‌పై ఎమ్మెల్యే తప్పుడు క్రెడిట్


ఇక ఇటీవల అర్బన్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ ఫండ్స్‌ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే స్థానిక ఎమ్మెల్యే తానే తీసుకువచ్చినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు.'అభివృద్ధి చేయండి హర్షిస్తాం, కానీ ఇతరుల కృషిని తమదిగా చెప్పుకోవడం ఎంతవరకు కరెక్ట్?'అని ప్రశ్నించారు.

### జగిత్యాలను ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చే కృషి

జగిత్యాలను ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చేందుకు ఎంపీ అరవింద్ కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయంను తీసుకువచ్చినట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శులు పాత రమేష్, సాంబారి కళావతి, సిరికొండ రాజన్న, గాదాసు రాజేందర్, మర్రిపల్లి సాగర్, ఇట్యాల రాము, కాశెట్టి తిరుపతి, గడ్డల లక్ష్మి, మామిడాల కవిత, బద్దెల గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి గారిని కలసిన కళ్యాణ్ భరత్

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 7 :**తాడేపల్లి YSRCP కేంద్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు,YSR పార్టీ అధ్యక్షులు గౌ శ్రీ YS జగన్మోహన్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన YSRCP విద్యార్థి విభాగ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించటం జరిగింది, మాజీ మంత్రి వర్యులు ,పుంగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు గౌ శ్రీ డా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నగారి ఆదేశాల మేరకు, రాజంపేట పార్లమెంట్ సభ్యులు గౌ శ్రీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నగారి సూచనలతో ఈ సమావేశానికి రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ హాజరు అయ్యారు, ఈ సందర్భంగా కళ్యాణ్ భరత్ మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను ఏవిధంగా అడ్డుకోవాలి అని ,పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సమస్యల పైన ఏవిధమైన పోరాటాలు చేయాలి అని ప్రతి విద్యార్థికి ఏవిధంగా అండగా నిలవాలి అని దిశా నిర్దేశం చేశారు అన్నారు, అదే విధంగా జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు విద్యార్థుల కోసం చేసినటువంటి అమ్మ వడి,విద్యాదీవెన,విద్యా కనుక,ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయటం,గోరు ముద్ద,నాడు-నేడు,మెడికల్ కాలేజీ ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాల చేశామని మళ్లీ మనం అధికారంలోకి వచ్చాక అంతకు మించిన కార్యక్రమాలు చేపడుతాం అని తెలిపారు అని అన్నారు, అనంతరం శాలువతో సన్మానించి బోయకొండ అమ్మవారి చిత్రపటాన్ని మరియు తీర్థ ప్రసాదాలు అందచేశారు,తాము విద్యార్థుల తరపున చేసిన సంక్షేమ హాస్టళ్ల బాట మరియు ఛలో మెడికల్ కాలేజీ ఇతర కార్యక్రమాల గురించి వివరించారు జగన్మోహన్ రెడ్డి గారు కళ్యాణ్ భరత్ ని అభినందిస్తూ



మరింత ఉత్సాహంగా,చురుకుగా కష్టపడి పనిచేయాలి అని పార్టీలో కష్టపడింన వారికి సముచిత స్థానం ఉంటుంది అని అన్నారని తెలియ జేశారు , ఈ కార్యక్రమంలో YS RCP చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నాగేంద్ర, విద్యార్థి నాయకుడు మల్లికార్జున,చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ని అభివృద్ధి చేసే అవకాశాన్ని కల్పించండి

**జూబ్లీహిల్స్ ప్రచారంలో ఐఎన్ టియుసి అధ్యక్షులు నడికుడ శివ**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. జూబ్లీహిల్స్ లో ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం నాయకులు ఐఎన్ టియుసి అధ్యక్షులు నడికుడి శివ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అంటూ ప్రభుత్వం ఏర్పడ్డ నుండి అమలు చేసిన పథకాలు.. మహిళలకి ఉచితంగా ఫ్రీ బస్, 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుపేదలకు సన్న బియ్యం, లాంటి ఎన్నో పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరచడం జరుగుతుందని జూబ్లీహిల్స్ లో ఇంకా అభివృద్ధి జరగాలంటే.. నవీన్ యాదవ్ కి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని నడికుడా శివ ఓటర్లను విజ్ఞప్తి చేయడం జరిగింది

# విద్యార్థులకు ప్రతిభ పోటీలు...



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండల కేంద్రములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున టిబి సాట్ తెలంగాణ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయ సంఘం మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతు విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన, ఆసక్తిని కలిగించడానికి , ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభ పోటీలు నిర్వహించామని, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పింపించడం జరుగుతుందన్నారు. గెలుపోందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. వ్యాసరచనలో లతిక శ్రీ ఉన్నత పాఠశాల లింగంపేట(ప్రథమ), భవిష్య ఉన్నత పాఠశాల (ద్వితీయ), శ్రీవిన్ ఉన్నత పాఠశాల జోగాపూర్( తృతియ), ఉపన్యాస పోటిలో రిషిక ఉన్నత పాఠశాల మాల్యాల(ప్రథమ), అశ్విత ఉన్నత పాఠశాల నర్సింగాపూర్(ద్వితీయ), హర్షిని ఉన్నత పాఠశాల చందుర్తి(తృతీయ), క్విజ్ పోటిలో కీర్తన ఉన్నత పాఠశాల మల్యాల(ప్రథమ), శ్రీ చరిత ఉన్నత పాఠశాల మూడపల్లి ( ద్వితీయ) , మహి దీక్షిత ఉన్నత పాఠశాల మల్యాల (తృతీయ) బహుమతులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు , ప్రతిభ పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు మేడికాల అంజయ్య, అంబటి శంకర్, అగ్రవ చారి,అమర్ నాద్, కార్తీక్ , సుధారాణి, ప్రకాశ్ వ్యవహరించారు.

# విలేకరుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

**డిఈఓను కోరిన అన్వేషణ ప్రతినిధి ఈ.పద్మారావు కాపు**



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా:అన్వేషణ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఈ.పద్మారావు కాపు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా విద్యా అధికారి ఐ.విజయకుమారి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేకరుల పిల్లలకు స్కూల్ ఫీజులో రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విలేకరులు సమాజానికి అద్దం పట్టే వృత్తిలో నిరంతరం కష్టపడి పని చేస్తారని,చాలామంది ఆర్థిక ఇబ్బందులతో పిల్లల విద్య ఖర్చులు భరించడంలో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రభుత్వం,విద్యాశాఖ తరఫున జర్నలిస్టుల కుటుంబాలకు ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు. డిఈఓ ఐ. విజయకుమారి ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ,పైస్థాయి అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ:-విద్య అనేది ప్రతి కుటుంబానికి ప్రాథమిక హక్కు. జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే బాధ్యతను నిర్వర్తిస్తారు. అలాంటి విలేకరుల పిల్లల విద్యకు చిన్న సహాయం అయినా పెద్ద ప్రోత్సాహమే అన్నారు.

# చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఎదగాలి

- యువతే దేశ భవిష్యత్తు-
- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్
- ర్యాగింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచన



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కొండగట్టు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన 'ఫ్రెషర్స్-డే' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ వేడుకకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.

### విద్య అనేది వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది

ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..'విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం కాదు, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి ఉపయోగపడే ఆధ్యాత్మిక శక్తి. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, కష్టపడి చదువుకుంటూ లక్ష్యాన్ని సాధించాలి' అని అన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలు కూడా అలవరచుకోవాలని సూచించారు.

### సోషల్ మీడియాలో సమయాన్ని సద్వినియోగం చేసుకోండి

సోషల్ మీడియా వేదికల్లో సమయాన్ని వృథా చేయకుండా, దానిని నేర్చుకోవడానికి, కొత్త ఆలోచనలు అభివృద్ధి చేసుకోవడానికి వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, తెలియని లింకులు లేదా ఫేక్ ఐడీలకు స్పందించకూడదని హెచ్చరించారు.

### ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

'కళాశాలల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొనాలి. సీనియర్లు-జూనియర్ల మధ్య తేడా లేకుండా పరస్పర గౌరవంతో ప్రవర్తించాలి.ర్యాగింగ్ వంటి చర్యలు నేరం మాత్రమే కాకుండా, మనిషితనం కోల్పోవడమే' అని ఎస్పీ అన్నారు.కళాశాల యాజమాన్యం విద్యార్థుల నడవడికపై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని సూచించారు.

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

'గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయి. అలాంటి వాటికి దూరంగా ఉండండి.ఎవరైనా ఈ వ్యసనాల్లో పాల్గొంటున్నారని తెలుసుకుంటే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి' అని విద్యార్థులకు సూచించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుక




**నేటి సాక్షి ఉప్పల్ నవంబర్ 7 :** భారతదేశ స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసిన 'వందేమాతరం' గీతానికి నేటితో 150 ఏళ్లు నిండాయి. ఈ వేడుక సందర్భంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. జాతీయోద్యమ మహనీయులకు ఘన నివాళులర్పించారు. వందేమాతరం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ గీతం స్ఫూర్తిగా, సమైక్యతా భావంతో దేశ అభివృద్ధికి పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పిఓ విశ్వనాథ్ కుమార్, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎస్ యమునారాణి, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్.చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, స్రవంతి, అనూష, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే ఆరణి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి :** పేదలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహానిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తన కార్యాలయంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణి చేశారు. మధురానగర్ కు చెందిన భ్రమరాంబ కు ఒకటిన్నర లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందించారు. అలాగే మధురానగర్ కే చెందిన గణేష్ కు నలభై ఆరువేల యాభై ఒక్క రూపాయల చెక్కును ఆయన భార్యకు ఎమ్మెల్యే అందించారు. ఎల్ బి నగర్ కు చెందిన ప్రేమ్ కుమార్ కు లక్షా డెబ్బై ఐదు వేల రెండు వందల ఒక్క రూపాయల చెక్కు రాగా దాన్ని ఆయన కూన కుమారునికి ఎమ్మెల్యే అందించారు. అలాగే ఎల్ బి నగర్ కే చెందిన మణికంఠ కు యాభై వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, ఆముదాల వెంకటేష్, జానకిరామ రెడ్డి, రాజేష్ అచ్చారి, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అమినిగుంట అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 7 :**మండలంలోని పంచాయతీ కేంద్రం అమినిగుంట అంగన్వాడి కేంద్రాన్ని ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి ఆకర్షణకంగా తనిఖీ చేశారు సమయపాలన ను పరిరక్షించారు అదేవిధంగా కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్ నిల్వ ఉన్న సరుకులను పరిశీలించారు పిల్లలకు అందించే పౌష్టికాహారం ఏ విధంగా ఇస్తున్నారు అనేది పరిశీలించారు అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త కమలమ్మ పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టిస్తుందన్న ఫిర్యాదు పై ఇటీవల కాలంలో కేంద్రం పై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు ఆవక తవకలు జరిగినట్లుగా నిరూపితమైతే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని సిడిపిఓ రాజేశ్వరి తెలిపారు

# డయాబెటిస్ హెల్త్ ప్యాకేజ్ ప్రారంభం




- వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా ప్రత్యేక 799/- డయాబెటిస్ హెల్త్ ప్యాకేజ్ ప్రారంభం
- బయోథెసియోమీటర్ & బైడైరెక్షనల్ డాప్లర్ విత్ ఫుట్ స్కాన్ మెషిన్ ఆవిష్కరణ

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి:** వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా అమరా హాస్పిటల్, తిరుపతిలో ప్రత్యేక ₹799/- డయాబెటిస్ హెల్త్ చెకప్ ప్యాకేజ్ ను ప్రారంభించింది. డయాబెటిస్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి, సమయానుకూలమైన చికిత్స అందించడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలను నివారించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.ఈ సందర్భంగా బయోథెసియోమీటర్ మరియు బైడైరెక్షనల్ డాప్లర్ విత్ ఫుట్ స్కాన్ మెషిన్ లను ఆవిష్కరించారు. ఈ ఆధునిక పరికరాలు డయాబెటిక్ న్యూరోపథీ మరియు పెరిఫెరల్ వాస్క్యులర్ వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించడానికి సహాయపడతాయి, తద్వారా రోగులు మరింత సమగ్ర వైద్య సేవలను పొందగలరు. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా డా. పి. రవి రాజు (అప్నా ప్రెసిడెంట్, ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్) హాజరయ్యారు. అలాగే డా. రవి (మెడికల్ సూపరింటెండెంట్, అన్నగౌరి హాస్పిటల్), డా. మీనాక్షి (ఆర్ ఎం ఓ అన్నగౌరి హాస్పిటల్), డా. వరుణ్ (ఎండి జనరల్ మెడిసిన్), డా. లోకేశ్ (ఎండి జనరల్ మెడిసిన్), డా. వాసుదేవ రెడ్డి (హ్యాండ్ % డ% మైక్రో సర్జన్), డా. రమ్య సాయి (లైఫ్ స్టైల్ మెడిసిన్) , భాగ్యలక్ష్మి (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, అమరా హాస్పిటల్) తో పాటు ఇతర వైద్య బృందం, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగావైద్యుల మాట్లాడుతూ డా. రవి రాజు "అమరా హాస్పిటల్ ప్రారంభించిన ఆధునిక పరికరాలు మరియు డయాబెటిక్ ప్యాకేజీలు ప్రజల ఆరోగ్యానికి గొప్ప తోడ్పాటు అవుతాయి. మధుమేహ నియంత్రణలో అవగాహన, ముందుగానే పరీక్షలు చేయించుకోవడం, జీవనశైలి మార్పులు అత్యంత కీలకమని నమ్ముతాను. ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

### డా. మీనాక్షి మాట్లాడుతూ,

"అమరా హాస్పిటల్ తీసుకున్న ఈ ముందడుగు ప్రశంసనీయం. ముందస్తు గుర్తింపు, సమగ్ర పరీక్షలు, కౌన్సెలింగ్ ద్వారా గుండె మరియు నరాల సమస్యలను తగ్గించవచ్చు. ప్రజలు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలి" అని అన్నారు.

### డా. రవి మాట్లాడుతూ,

"ఆధునిక పరికరాల వినియోగం రోగుల జీవితాలను మారుస్తుంది. ముఖ్యంగా డయాబెటిక్ ఫుట్ వంటి సమస్యల నివారణకు ముందస్తు పరీక్షలు కీలకం. నిరంతర ఫాలోఅప్‌తో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయి" అని వివరించారు.

### డా. వరుణ్ మాట్లాడుతూ,

"మధుమేహం నియంత్రణలో మందులతో పాటు ఆహారం, వ్యాయామం, జీవనశైలి కూడా ముఖ్యమైనవి. చిన్న మార్పులు పెద్ద ప్రయోజనాలను తెస్తాయి. ఈ ప్యాకేజీ రోగులకు సరళమైన మార్గదర్శకత్వాన్ని ఇస్తుంది" అని చెప్పారు.

### డా. లోకేశ్ మాట్లాడుతూ,

"రక్త చక్కెర స్థాయిలను నిరంతరంగా పర్యవేక్షించడం, పాద ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం అత్యవసరం. దీర్ఘకాలిక సంక్లిష్టతలను నివారించడంలో ఈ టెస్టులు ముఖ్యపాత్ర పోషిస్తాయి" అని తెలిపారు.

### డా. వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ,

ప్రతి డయాబెటిక్ రోగికి పాదాల సంరక్షణ అత్యవసరమని పేర్కొన్నారు. ఆయన సూచన ప్రకారం, రోగులు ప్రతిరోజూ తమ పాదాలను పరిశీలించడం, గాయమైతే వెంటనే వైద్యుడిని సంప్రదించడం, కఠినమైన పాదరక్షలు ఉపయోగించకపోవడం, మరియు రక్త చక్కెర స్థాయిలను క్రమంగా పర్యవేక్షించడం అవసరం. అమరా హాస్పిటల్ అందిస్తున్న ఆధునిక ఫుట్ కేర్ సదుపాయాలు అనేకమంది రోగుల పాదాలను, ప్రాణాలను రక్షించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని ఆయన అన్నారు. ఒక చిన్న గాయాన్ని నిర్లక్ష్యం చేయడం వలన పెద్ద ఆపరేషన్లు అవసరమయ్యే పరిస్థితులు వస్తాయని, కానీ సమయానికి గుర్తించి చికిత్స చేస్తే 95% కేసుల్లో పాదం రక్షించవచ్చని కూడా వివరించారు.

### డా. రమ్య సాయి మాట్లాడుతూ,

"సరైన ఆహారం, వ్యక్తిగత వ్యాయామం, నిద్ర నియమం మరియు ఒత్తిడి నియంత్రణతో ఆరోగ్య పునరుద్ధరణ పూర్తిగా సాధ్యమే. డయాబెటిస్ రివర్సల్ అంటే కేవలం షుగర్ తగ్గించడం కాదుబీ అది మన శరీరాన్ని తిరిగి సరిసమాన స్థితికి తీసుకెళ్లే సమగ్ర ప్రక్రియ. ఈ ప్రోగ్రామ్ ద్వారా రోగులకు సరైన ఆహారం, క్రమమైన వ్యాయామం, నిద్ర నియమం, ఒత్తిడి నియంత్రణ మరియు మానసిక స్థితి మెరుగుదలపై పూర్తి మార్గదర్శకత్వం అందిస్తాము. ఈ విధానం రోగుల జీవనశైలిలో సానుకూల మార్పులు తీసుకురావడంలో చాలా ఉపయోగకరమని" ఆమె వివరించారు

# ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరండి



జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి: భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ వ్యవస్థాపక దినోత్సవాన్ని తిరుచానూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాల లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడుతూ ఉత్తమ పౌరులుగా ఎదిగవందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరాలని పిలుపునిచ్చారు. ఈ స్కౌట్స్, గైడ్స్ అభివృద్ధికి ఎటువంటి సహాయం కావాలన్న తాను ముందుండి జరిపిస్తానని తెలియజేశారు. క్రమశిక్షణ కలిగిన వ్యవస్థగా ప్రపంచమంతా వ్యాప్తి చెంది ఉన్నందువలన అనేకమంది బాలబాలికలు ఈ యొక్క ఉద్యమంలో చేరి అనేక నైతిక విలువలు నేర్చుకుంటూ సామాజిక సేవలో ఎలా పాల్గొనాలో ఎటువంటి సహాయ కార్యక్రమాలు చేయాలనే, సేవా భావాలతో యూనిఫారం ధరించి చేస్తూ ఉంటారని, వీరి యొక్క స్వచ్ఛంద సేవ ప్రశంసనీయమైనదన్నారు. ఆడిసినల్ ప్రాజెక్టు ఆఫీసర్ జి గౌరీ శంకర్, ఉప విద్యాశాఖ అధికారిని ఇందిరా దేవి ఆమె ఉపన్యసిస్తూ, స్కౌట్ వ్యవస్థలో పిల్లలు పాఠశాల స్థాయి నుంచి అన్ని విధాల ఉత్తమ పౌరులుగా భావి భారత పౌరులుగా ఇందులో ఉన్న నియమాలు ఆచరిస్తూ స్కౌట్ చట్టాన్ని గౌరవిస్తూ వారు ఆనందంతో ఈ యొక్క కార్యక్రమాలను చేస్తూ ఉంటారని, ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ కమిషనర్ వంశీ రాజా, ఉపాధ్యక్షులు కుప్పిరెడ్డి, జిల్లా ట్రైనింగ్ కమిషనర్ జి వెంకటేశ్వర్లు, ఏఎస్ఓసి కోటేశ్వరరావు, జిల్లా కార్యాలయ కమిషనర్ టి రమేష్ బాబు, డిఓసి లు సతీ సావిత్రి , ఏ వెంకటేశ్వర్లు కోశాధికారిని వాసుకి గైడ్ క్యాప్టెన్ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం తోనే మానవాళికి మనుగడ

## టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)రామచంద్రాపురం** :ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన మేఘాలయ టీం, అగ్రికల్చర్ స్టూడెంట్స్ రామచంద్రపురం రామచంద్రపురం మండలం కొత్త కండ్రిగ పంచాయతీ టీవీ సపార్లు గ్రామంలో బి రాగమ్మ మహిళ రైతుకు సంబంధించిన బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంమానవాళి మనుగడకు సురక్షితమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయ సహకారాలతో ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా మన మండలంలో ప్రతి పంచాయతీలోనూ ఒక బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని ప్రతి ఒక్క రైతు రసాయనక ఎరువులకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయంగా పశువుల, ప్రకృతి వనరులతో సహజ సిద్ధంగాతయారు చేసే ఇన్పుట్స్ వినియోగించాలని సూచించారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ మోడల్ మండల టీం లీడర్ విమల మాట్లాడుతూ దేశం మొత్తం ప్రకృతి వ్యవసాయ విధానాల కోసం మన రాష్ట్రం వైపు చూస్తున్నారని అందులో భాగంగా మేఘాలయ రాష్ట్రం నుంచి కొంతమంది ప్రతినిధులు రామచంద్రపురం మండలంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను వారం రోజులుగా సందర్శిస్తున్నారన్నారు. అలాగే అగ్రికల్చర్ స్టూడెంట్స్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తూ కషాయాల తయారీ విధివిధానాల గురించి ప్రత్యక్షంగా చేసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్సి సెంటర్ యజమాని బి . రాగమ్మ మాట్లాడుతూ తిరుపతి జిల్లా డిపిఎం ఏ . షణ్ముగం ఆదేశాలతో ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన జీవ ఉత్ప్రే రకాలు ఘనజీవామృతం, ద్రవ జీవమృతం, పంటలో తెగుళ్ళకు నివారణకు వాడే కషాయాలు దశపర్ని, బ్రహ్మాస్త్రం, వావిళ్ళకు, వేప గింజల ద్రావణం. పంట ఎదుగుదలకు, దిగుబడి కి వినియోగించే పంచగవ్య, పుల్లటి మజ్జిగ, చేప బెల్లం ద్రావణం ప్రతి ఒక్కటి ఈ కేంద్రంలో లభించునని తెలిపారు. దేశీయ విత్తనాలు, పిఎండిఎస్ కిడ్స్, వ్యవసాయ పరికరాలు అందుబాటులో తెచ్చామన్నారు. భావితరాల మనుగడ కొరకు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తేనే భూమి ఆరోగ్యం, మన అందరి ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు., ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీం దాదాబీర్ గ్రామస్తులు శేఖర్ నాయుడు, విఏఓ, హెల్త్ న్యూట్రిషన్ సిబ్బంది,,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, రైతులు పాల్గొన్నారు

# మూతపడ్డ మిల్లు స్థలాన్ని ప్రభుత్వమే కొనాలి




## సిపిఎం పార్టీ డిమాండ్

**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 7** :కాగజ్ నగర్ లో మూతపడ్డ సర్ సిల్క్ మిల్లు స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి నూతన పరిశ్రమ స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది కాగజ్ నగర్ లో నాలుగు దశాబ్దాల క్రితం సర్ సిల్క్ మిల్లు మూతపడింది. ఈ మిల్లు మూసివేతతో అప్పట్లో సుమారు నాలుగు వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారు. ప్రస్తుతం ఈ మిల్లు స్థలాన్ని ఈ వేలం వేయనున్నట్లు అఫిషియల్ లిక్విడేటర్, ప్రతినిధులు కాగజ్ నగర్ లోని పలు చోట్ల బ్యానర్లు కట్టారు. పలు పత్రికలలో వార్తలు కూడా వచ్చాయి. ఈ మిల్లు స్థలాన్ని వేలం వేస్తే ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసి వారి వ్యాపార, వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగించుకునే అవకాశం ఉంది.కావున ఈ స్థలాన్ని ప్రభుత్వమే అఫిషియల్ లిక్విడేటర్ నుండి కొనుగోలు చేయాలని కోరుతున్నాము. ప్రభుత్వం ఈ స్థలాన్ని కొనుగోలు చేసి ఇక్కడ ఒక పరిశ్రమ స్థాపిస్తే కాగజ్ నగర్ పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడమే కాకుండా స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించినట్లవుతుంది. అలాగే పిల్లల ఆట స్థలానికి గ్రౌండ్ కు మరియు ఇతరత్రా ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడుతుంది. ఇదే సమయంలో పలుసార్లు ఎన్నికల సమయంలో స్థానిక నాయకులు మూతపడ్డ సర్ సిల్క్ మిల్లు స్థలంలో నూతన పరిశ్రమ స్థాపించేందుకు కృషి చేస్తామని, యువతకు ఉపాధి కల్పిస్తామని హామీలు కూడా ఇచ్చారు. కావున స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ మిల్లు స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా ఒత్తిడి తేవాలని కోరుతున్నాను. ఈ ప్రాంత ఉన్నతాధికారిగా మీరు మా విన్నపాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఈ మిల్లు స్థలం ప్రభుత్వమే కొనుగోలు చేసి, అక్కడ నూతన పరిశ్రమ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో ముంజం ఆనంద్ కుమార్ దుర్గం దినాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ చేయూత

- తిరుమలాయపాలెం మండలంలోని 28 గ్రామాల్లో 60 కుటుంబాలకు ఆర్థికసాయం పంపిణీ
- ప్రతి కుటుంబానికి రూ. 10 వేలు చొప్పున అందజేత




**నేటి సాక్షి పాలేరు ,నవంబర్ 07:** నిరుపేద, సామాన్య కుటుంబాలను ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్.. తిరుమలాయపాలెం మండలంలో మరోసారి తమ మానవత్వాన్ని చాటుకుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వివిధ కారణాల వల్ల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ట్రస్ట్ తరపున శుక్రవారం సహాయక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో నడుస్తున్న పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఈ నెలలో మండలంలో మరణించిన ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేసింది. 28 గ్రామాల్లో 60 కుటుంబాలకు సాయం పంపిణీ చేశారు .. ఈ సహాయం పంపిణీ చేసిన గ్రామాల జాబితాలో వెదుళ్లచెర్వు, పిండిప్రోలు, తెట్టెలపాడు, దమ్మాయిగూడెం, జింకలగూడెం, గోల్ తండా, పాతర్లపాడు, తిప్పారెడ్డిగూడెం, జల్లేపల్లి, హైదర్ సాయిపేట, పడమటి తండా, చింతల తండా (చంద్రు తండా), మేడిదపల్లి, ఇస్లావత్ తండా, సుబ్లేడు, హస్నాబాద్, రఘునాధపాలెం, మంగలిబండ తండా, కాకరవాయి, ఏనుకుంట తండా, సోలీపురం, పైనంపల్లి, బచ్చోడు తండా, బచ్చోడు, బీరోలు, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తిరుమలాయపాలెం గ్రామాలు ఉన్నాయి. మొత్తం 28గ్రామాల్లోని 60 కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం అందింది. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మృతుల కుటుంబాలను ఆత్మీయంగా పలకరించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఈ సహాయం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# భయాన్ని చెదరగొట్టి- లక్ష్యాల దిశగా!



- వ్యక్తిత్వ శిక్షణా తరగతుల్లో మానవ విలువలతో స్ఫూర్తి నింపిన ఉపన్యాసాలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి

**నేటి సాక్షి పాలేరు, నవంబర్ 07:** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సిద్ధాంతాలు, విలువలు, స్వప్నాలు ప్రేరణగా%"% ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దానవాయిగూడెంలోని బాలికల గురుకులంలో వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "ఒక వ్యక్తి ఎదిగితేనే ఒక కుటుంబం ఎదుగుతుంది%"% కుటుంబం ఎదిగితేనే సమాజం, దేశం ఎదుగుతుంది." అని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న భయం, సందేహాలను తొలగించి, స్పష్టమైన లక్ష్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం అనే మూడు మంత్రములు జీవిత విజయానికి పునాది అని సూచించారు. కష్టాలు వచ్చినప్పుడల్లా తలవంచి వెనక్కి తగ్గడం కాకుండా, మేల్కొని ముందుకు సాగాలని ప్రేరణనిచ్చారు. కర్తవ్యబాధ్యత, క్రమశిక్షణ, తల్లిదండ్రుల ప్రేమ–త్యాగాల గొప్పతనం పై తీసుకున్న పలువురు వక్తల ఉపన్యాసాలు విద్యార్థినిలను కదిలించాయి. కొంతమంది విద్యార్థినిలు తమ తల్లిదండ్రుల గురించి మాట్లాడేటప్పుడు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ దుర్గ, అధ్యాపక బృందం, డైరెక్టర్లు దాసరి రంజిత్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 150 సంవత్సరాలు పూర్తయిన వందేమాతరం గీతం




**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్7 :** కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వందేమాతరాన్నీ బంకించంద్ర చటర్జీ రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంచార్జీ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ వందేమాతరం స్వాతంత్ర్య ఉద్యమంలో ఉద్యమకారులలో స్వాతంత్ర్య కాంక్ష ను రగిల్చి ప్రేరణ గా నిల్చింది అని అన్నారు.. ఇట్టి కార్యక్రమం లో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల లో లీడ్ ఇండియా ఫౌండేషన్ అవగాహన సదస్సు

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** విశ్వగురుభరత్ 2047 ఆధ్వర్యంలో ట్రైనింగ్ అఫ్ ట్రైనర్స్ శిక్షణ కోసం అవగాహనా సదస్సు కార్యక్రమం తేదీ 9 ఆదివారం రోజున సమయం ఉదయం 9 గంటల నుండి 12 గంటలవరకు శ్రీ సరస్వతి శిశు మందిర్ జగిత్యాల లో కలదు ఇందులో ఇంట్రెస్ట్ ఉన్నవారికి 3 రోజులు శిక్షణ తేదీ 10,11,12, నవంబర్ 2025తేదీలలో హైదరాబాద్ లో జరుగును శిక్షణ లో సెలెక్ట్ అయినా వారికీ భోజనం మరియు వసతి. గౌరవవేతనం ఇవ్వబడును (మీ మీ నైపుణ్యము ఆధారంగా ) సెలెక్ట్ అయినా వారు రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో మరియు కళాశాలలో విద్యార్థిని. విద్యార్థుల శిక్షణ ఇవ్వాలి ఇంటరెస్ట్ వున్నవారు లీడ్ ఇండియా శిక్షణ సమానవ్యయ కర్త తాడూరి శ్రీనివాస్ చరవాణి, లో 8897174794 సంప్రదించగలరు.

# కంసాన్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం



**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 7 :** నారాయణపేట జిల్లాలోని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మరియు కుంభం శివకుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ధన్వాడ మండలం కాంసాన్ పల్లి గ్రామంలో మొదటి ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ శివారెడ్డి గారు అలాగే ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి గారూ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 07.11.2025, కార్తీక మాసం, శుక్ల పక్షం, శుక్రవారం విదియ పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది.ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు ప్రసన్న, మమత, లక్ష్మి, శ్వేత, రజని, దివ్య, కృష్ణ వేణి, పద్మ, నాగలక్ష్మి, గంగమ్మ, యశోద,అర్చకులు శ్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.


నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
శనివారం
8 నవంబర్ 2025

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత..

**నేటి సాక్షి పాలేరు ,నవంబర్ 07:** కూసుమంచి మండలంలోని ఉప విద్యుత్ సరఫరా కేంద్రంలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా కూసుమంచి , తురకగూడెం , గురువాయి గూడెం , గంగబండతండా , రావిచెట్టుతండా , కోక్యాతండా , లోక్యాతండా ,లింగారాంతండా గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత ఉండనున్నట్లు కూసుమంచి ఏఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఆయా గ్రామాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు..

# శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథుడి దయ ప్రజలపై ఉండాలి

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 7 :** 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని కామాక్షి సమేత ఏకామ్రనాథ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన నవగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా గత రెండు రోజులుగా ఋత్వికులచే మహా కుంభాభిషేకలు నిర్వహించగా నిర్వహించిన నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఏకామ్రనాథ దేవాలయంలో స్వామి వారికి , నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అతి మహిమాన్వితమైన శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ స్వామి దయ ప్రజలపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, ఖలీల్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జయేందర్ రెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాగరాజు, ఆలయ కమిటీ సురేష్, సలహాదారులు రామేశ్వర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, నారాయణ రెడ్డి, బీమప్ప, దామోదర్ రెడ్డి, కాలనీ సీనియర్లు కెబిఆర్ ప్రసాద్, డి.పోచయ్య, గోపాల్ రెడ్డి, రాంరెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువసేన సభ్యుడు నవీన్ జన్మదిన సందర్భంగా...

## దేవేందర్ నగర్‌లో బీజేపీ నాయకులు శుభాకాంక్షలు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 7 :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రావుల శేషగిరి దేవేందర్ నగర్ వాస్తవ్యులు రావుల శేషగిరి యువసేన సభ్యులు నవీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి మరియు లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తనయుడు యువ నాయకులు రావుల పృథ్వీ, రచ్చ చక్రధర్, భరత్ కుమార్, మురళీకృష్ణ ,వీరాచారి, మంజునాథ్, రమాదేవి, చెంప తదితర నాయకులు

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

## షేక్ పేట్ డివిజన్ లోని బిజెఆర్ నగర్ లో



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 7 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ డివిజన్ బిజెఆర్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గ్రేటర్ హైదరాబాద్ మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి, శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సతీమణి శ్రీమతి వర్షయాదవ్ కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది అనంతరం కూన శ్రీశైలం గౌడ్ బిజెఆర్ నగర్ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమా పథకాలు వాటి లబ్ధి పట్ల క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పార్టీ నాయకులు, ఇంచార్జ్ లు, మహిళ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పత్రం అందజేసిన జీవీకే సంస్థ అధికారులు

- మరణించిన 108ఉద్యోగి కుటుంబానికి పెన్షన్ పత్రం అందజేసిన జీవీకే సంస్థ అధికారులు
- సంస్థ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు 108 ఉద్యోగులు



**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 7 :** నారాయణపేట జిల్లా: జీవీకే ఈఎంఆర్ఐ 108 సేవల్లో విధి నిర్వాహణలో ప్రమాదానికి గురై మరణించిన అభంగాపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తూ శ్రీనివాస్ గారు 2024 మే 5న రోడ్డు ప్రమాదానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2024 మే 8న దురదృష్టవశాత్తు మరణించారు.మృతుడి కుటుంబానికి ఇప్పటికే జీవీకే కంపెనీ తరపున ₹11 లక్షల పరిహారం అందజేయబడింది.108 అంబులెన్స్ సర్వీస్ ల స్టేట్ హెడ్ శ్రీ బి. సుధాకర్ గారు, హెచ్ఆర్ హెడ్ శ్రీ కిరణ్ కిషోర్ గారి ఆదేశాల మేరకు, హెచ్ఆర్ విభాగం తరపున శ్రీ రవీందర్ గారు హైదరాబాద్ ఈఎస్ఐ కార్యాలయాన్ని సంప్రదించి, మృతుడి భార్య, తల్లి మరియు ఇద్దరు పిల్లలకు ప్రతినెల పెన్షన్ అందే విధంగా చర్యలు చేపట్టారు.ఈ రోజు చిక్కడపల్లి బ్రాంచ్ ఈఎస్ఐ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీ బాల సూరి ఆధ్వర్యంలో, మృతుడి భార్య శ్రీమతి కురుమమ్మ, తల్లి బసమ్మ మరియు పిల్లల సమక్షంలో పెన్షన్ సర్టిఫికేట్‌ను అందజేయడం జరిగింది.లి ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని, కుటుంబ సభ్యులకు పెన్షన్ ఇప్పించడంలో వారి పాత్ర ఎంతగానో ఉందని కుటుంబ సభ్యులు తెలియజేశారు,నవంబర్ నెల నుండి కుటుంబ సభ్యులైన నలుగురికి ఈఎస్ఐ తరపున ప్రతినెలపెన్షన్ అందజేయబడుతుంది. కుటుంబ సభ్యులకు పింఛన్ కోసం కృషి చేసిన స్టేట్ హెడ్ బి. సుధాకర్ గారికి, హెచ్ఆర్ హెడ్ కిరణ్ కిషోర్ గారికి, హెచ్ఆర్ రవీందర్ గారికి, ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి గారికి, ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్ గారికి కుటుంబ సభ్యులు మరియు 108 ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా జగిత్యాలలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు



- ఉత్సాహంగా పాల్గొన్న 350 మంది యువతీ-యువకులు
- విజేతలకు రాష్ట్రస్థాయి పోటీల్లో అవకాశం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) రాజ గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ ముఖ్య అతిథులుగా హాజరై యువతలో ఉత్సాహాన్ని నింపారు.

## ప్రతిభ చూపిన కళాకారులు

ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన సుమారు 350 మంది యువతీ-యువకులు వివిధ సాంస్కృతిక, సాహిత్య, శాస్త్రీయ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.

## విజేతల వివరాలు ఇలా ఉన్నాయి

జానపద నృత్యం: మొదటి స్థానం హారిక అండ్ గ్రూప్ (తాటిపల్లి గురుకుల పాఠశాల), ద్వితీయ స్థానం సాత్విక అండ్ గ్రూప్ (గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, జగిత్యాల). స్టోరీ రైటింగ్: మొదటి స్థానం గాయత్రి (ఎస్.కె.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాల), ద్వితీయ స్థానం జుఫిష నాజ్ (గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, జగిత్యాల). ప్రకటన పోటీలు: మొదటి స్థానం జుఫిష నాజ్, ద్వితీయ స్థానం హుదా ఫాతిమా.కవిత్వం: మొదటి స్థానం గాయత్రి, ద్వితీయ స్థానం మేఘన తాటిపెల్లి. సైన్స్ మేళా: మొదటి స్థానం ఆర్యన్ కుమార్ సింగ్, ద్వితీయ స్థానం అవినాష్.విజేతలకు సర్టిఫికెట్లు బహుకరించగా, రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కోరుకంటి రవికుమార్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే. రాము, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, జిల్లా పేట అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చిట్టిపల్లి సుధాకర్, యువజన సంఘాల నాయకులు బొడ్డు రాజేష్, విజయ్, విక్రమ్ రెడ్డి, కోట మధుసూదన్, సీనియర్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై అవగాహనా ర్యాలీ

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 7 :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల సిబ్బంది, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కలసి పట్టణంలో హైస్కూల్ నుండి సంతగేటు, బజారువీధి,మోటారు వీధి, బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిది.అనంతరం బస్టాండ్ లో మానవహారం ఏర్పాటు చేశారు.క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీలు దాని నివారణ, ప్రారంభ దశలో గుర్తించడం మరియు చికిత్సపై ప్రజలలో అవగాహన కల్పించడానికి నిర్వహిస్తారు. ఇవి సాధారణంగా నిర్దిష్ట క్యాన్సర్ రకాలపై దృష్టి సారించి, నెలవారీ లేదా వార్షిక అవగాహన కార్యక్రమాలలో భాగంగా జరుగుతాయి. క్యాన్సర్ అవగాహన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ లక్షణాలను ప్రారంభ దశలో గుర్తించడం వల్ల చికిత్స విజయవంతం అయ్యే అవకాశాలు పెరుగుతాయని, క్యాన్సర్ నివారణకు సహాయపడే జీవనశైలి మార్పులు మరియు ఇతర జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది. క్యాన్సర్ రోగులకు మరియు వారి కుటుంబాలకు మద్దతు ఇవ్వడం,



వారికి ఆశను కల్పించడం. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, వైద్యులు మరియు ప్రజలు కలిసి క్యాన్సర్‌పై పోరాడటానికి సహకరించడం జరుగుతుందని డాక్టర్ మోనా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏయన్ ఎంలు, ఆశ కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యయ, ఉపాద్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని..ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.1875లో ప్రముఖ సాహితీవేత్త,దేశభక్తుడు బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ రచించిన వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తినిచ్చిన గేయంగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఆయన రచించిన ఆనందమఠం నవలలో ఈ గేయం తొలిసారిగా చోటు చేసుకుంది. భారతమాత పట్ల అపారమైన మమకారం, గౌరవం ఈ గీతంలో ప్రతిబింబిస్తుందని విద్యార్థులు వివరించారు.కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎం.ధర్మనాయక్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయం భారతీయులలో జాతీయ చైతన్యాన్ని నింపిన పవిత్ర గీతం అని తెలిపారు.పంచాయతీ కార్యదర్శి శైలమ్,కారోబార్ శంకర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు వందేమాతరం గేయాన్ని ఆలపించి,దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని అలరించారు.చివరగా అందరూ ఏకస్వరంతో వందేమాతరం... వందేమాతరం...! అంటూ దేశభక్తి జ్వాలను రగిలించారు.ఎం. ధర్మనాయక్, ప్రధానోపాధ్యాయులు, ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి

# 42శాతం రిజర్వేషన్లు సాధించేదాకా పోరాటం ఆగదు

- బీసీ జేఏసీ,అఖిలపక్ష కమిటీ, ప్రజా,విద్యార్థి & ఉద్యోగ సంఘాల నాయకులు..
- విద్య ,ఉపాధి, రాజకీయాల్లో, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతం




**నేటి సాక్షి జోగులాంబ గద్వాల, కేటి దొడ్డి :** ఈ సందర్భంగా "గాజుల కృష్ణ రెడ్డి, మాట్లాడుతూ, బీసీలందరూ తమ శక్తిని చాటే సమయం వచ్చిందని,"బీసీ చైతన్య సదస్సు"గద్వాల వాల్మీకి భవన్లో 9-11-2025 ఆదివారం మన బిసి బిడ్డలు అంతా తరలి వెళ్లి ఐక్యతను చాటి ఢిల్లీ వరకు రిజర్వేషన్ల నినాదాన్ని బలంగా వినిపించాలని పిలుపునిచ్చారు. 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాజకీయ ఒత్తిడి పెంచాల్సిన ప్రాముఖ్యతను కృష్ణ గారు ఉద్ఘాటించారు. బిసిల హక్కులను కాలరాసేందుకు, ఎన్నికల టిక్కెట్లు లేదా చిన్న ప్రయోజనాల పేరిట ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కొందరు ప్రయతినిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రభుత్వాలపై ఉద్యమం కాదని, బహుజనుల జీవన మనుగడ కోసం ఆరాటమని స్పష్టం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా కేటి దొడ్డి మండలాల్లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో బహుజన, %దీఎ% నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, మధుసూదనుబాబు, కే ప్రభాకర్ సార్, ఎం వాల్మీకి ,కే వినోద్ కుమార్, ఉత్తనూరు వెంకన్న, కృష్ణయ్య, యునెస్ ,కిరణ్ నాగిరెడ్డి, శివ కేటుదొడ్డి మండలం నాయకులు పాల్గొన్నారు. ఎర్ర భీమిరెడ్డి, ముంగిలి వీరేశ్ రెడ్డి, మంగలి నరసింహులు, శివ గంగానపల్లి, నాగిరెడ్డి నందిని, దరెప్పల సూరి, ఆంజనేయులు, తాయప్ప, వీరేష్, టీచర్ గోవిందు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ప్రాడిజీ విద్యార్థి ఎంపిక



- ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానంలో బంగారు పతకం కైవసం చేసుకున్న నక్కల కౌషిక్
- బంగారు పతకం కైవసం చేసుకున్న నక్కల కౌషిక్ విద్యార్థికి అభినందనలు
- అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** క్రమశిక్షణతో ఉంటూ ఉత్తమ శిక్షణ తీసుకొని ఉమ్మడి జిల్లాస్థాయి యోగా పోటీలలో విశిష్ఠ ప్రతిభ కనబరిచి నక్కల కౌషిక్ బంగారు పతకం సాధించి ప్రాడిజీ విద్యాలయ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చాడని ప్రిన్సిపల్ బ్రజేష్ కానూన్గో అన్నారు. రావెల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల నాల్గవ తేదీన జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 14 విభాగమ్ యోగా పోటీలలో నక్కల కౌషిక్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారన్నారు నక్కల కౌషిక్ కు బంగారు పతకాన్ని మెమొంటో ను యోగా గురూజీ స్వాత్మ రామస్వామి,మల్లిఖార్జున్ గురూజీ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డిలు అందచేసి అభినందించారు కౌషిక్ ను ప్రాడిజి విద్యాలయ ప్రాంగణం లో శుక్రవారం అభినందన సభ ఏర్పాటు చేసి ప్రిన్సిపల్ బ్రజేష్ కానూంగో డైరెక్టర్లు మాచబత్తిని శ్రీనివాస రావు ,చింతకాయల పార్థసారథి,పెదమల్లు ఉదయ చంద్ర రావు,ఉపాధ్యాయులు అభినందించారు నక్కల కౌషిక్ ను బంగారు పతకం మెడల్ తో సత్కరిస్తున్న గురూజీలు స్వాత్మ రామస్వామి మల్లిఖార్జున్ గురూజీలు పిడి శ్రీనివాస రెడ్డిలు తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి

- ధర్నా చేసిన వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- రోడ్డు విస్తరణ వేగవంతం చేయాలి
- ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవితక్క వెల్లడి



**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల నవంబర్ 07:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద టిప్పర్ – ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ( ఎమ్మెల్సీ కవిత) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పీఎంఆర్ మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ప్రమాదం ఏ విధంగా జరిగింది.. ఎక్కడికి వెళ్తున్నారు.. వారి కుటుంబ స్థితిగతులు, అందుతున్న చికిత్సపై వాకబు చేశారు.అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాదం (చేవెళ్ల బస్సు రోడ్ ఆక్సిడెంట్) జరిగి 19 మంది మృత్యువాత పడడం, 30మందికి పైగా గాయాలు కావడం ఎంతో విచారకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన, గాయపడ్డ వారంతా నిరుపేదలేనన్నారు. గాయపడ్డ వారికి మరో ఆరు నెలలు చికిత్సలు, విశ్రాంతి అవసరం. వీరికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ప్రమాదానికి ప్రాథమిక బాధ్యత వహించాలన్నారు. ఎన్ హెచ్ 163 లో నిర్మాణ లోపాలు ఉన్నాయన్నారు.ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ – బీజాపూర్ జాతీయ రహదారి (హైదరాబాద్ – బీజపూర్ నేషనల్ హైవే) విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా యన్నారు. ఎన్జిటిలో మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేశారు. ఈ కేసును ఉపసంహరింపజేయడంలో ఇన్నాళ్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. హెచ్ 163 విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణి ంచేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ – బీజాపూర్ జాతీయ రహదారి (హైదరాబాద్– బీజాపూర్ నేషనల్ హైవే) విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా యన్నారు. ఎన్జిటిలో మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేశారు. ఈ కేసును ఉపసంహరింపజేయడంలో ఇన్నాళ్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. హెచ్ 163 విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాద బాధితులు ప్రజలు రోడ్డు విస్తరణ చేపట్టాలని తాండూరు (తండూర్) లో ధర్నా చేశారు. వీరి బాధను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. కానీ ధర్నా చేసిన 30మందిపై కేసులు నమోదు చేయడం పట్ల ఆమె మండిపడ్డారు. నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఆమె బస్సు ప్రమాద సంఘటనా స్థలం కు వెళ్లి పరిశీలించారు.ఈ సందర్శణలో గ్రంధాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ముస్తఫా తదితరులు ఉన్నారు.

# వివాహ వేడుకకు ఆర్థిక సాయం అందజేత



- పేదల కష్టం తీర్చటం తన పరమావదిగా పని చేస్తున్న నిజామ్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (చందోలు) :** ఆపద అంటేనే ప్రతి ఒక్కరినీ ఆదు కోవటమే నిజామ్ నైజం చందోలు గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తాను నమ్మిన సిద్ధాంతాలకు రూపు తెస్తున్న వ్యక్తిగా నిజామ్ ఘన కీర్తిని పొందుతున్నారు.దీనిలో భాగం గానే చందోలు గ్రామంలో రసూల్ పేటకు చెందిన ఒక కష్టజీవి అయిన ఖ లీల్ తన కుమార్తె కు వివాహం చేయటానికి నిర్ణయం తీసుకున్నారు.విషయం తన కు తెలియగానే నిజామ్ ఆ కుటుంబానికి తన వంతు సాయంగా స్నేహితులతో కలసి ఆర్థిక సాయం అందించారు. దీనితో పెళ్లి కుటుంబం ఆనందంతో నిజామ్ను అభినందించారు. ఈ సందర్భంగా నిజామ్ మాట్లాడుతూ అందరూ సుఖంగా, ఆకలి లేకుండా ఉండటానికి తన శక్తి మేర కృషి అందిస్తూ ఉంటామన్నారు. అంతే కాకుండా తన రాజకీయ గురువు అయిన శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర ఆదర్శంగా ఇలా సేవా కార్యక్రమాలు చేస్తున్నాము అన్నారు.అంతే కాకుండా మేము చేసే కార్యక్రమాలు ప్రతి ఒక్కరి కి ఆదర్శం అయి సేవభావం పెంపొందలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరిఫ్, ఖాదర్, జమీల్, సైదా, సలాం, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలో కేంద్రంలో శనివారం ఉదయం 9 గంటలకు గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనమూల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఇందిరా గాంధీ విగ్రహం ఎదుట కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు ఉపేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సానుభూతిపరులు సానుభూతి పరులు రేవంత్ రెడ్డి అభిమానులు తప్పకుండా పాల్గొనాలని కోరారు.

# త్రీకె రన్ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 7 :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన త్రీ కే రన్ లో భాగంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు ఎస్సై నాగేశ్వరరావు పి.ఎస్.ఐ మణికంఠేశ్వర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్ వివిధ రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్ తో పాటు మెమొంటోలను బహుమతులుగా అందించారు అదేవిధంగా వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గీతం యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుకాల అభిషేకంలో పాల్గొన్న భక్తులు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 7 :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో శుక్రవారం లోక సుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదా యపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు. అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షం నందు రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో ఈవో ఏకాంబరం, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయానికి నర్సింహా నేతృత్వంలో గడపగడపకు ప్రచారం

### ఎర్రగడ్డ డివిజన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ఉత్సాహం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా ఎర్రగడ్డ డివిజన్ కోఆర్డినేటర్‌గా గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ,ప్రతి దుకాణానికి వెళ్లి వివరించామని తెలిపారు.పార్టీ కోసం ప్రాణమిచ్చే కార్యకర్తలు ఇక్కడ కనిపిస్తున్నారని,ప్రజలు కాంగ్రెస్‌పై చూపుతున్న అభిమానం చూస్తుంటే పార్టీ విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.పొద్దున్నుంచి సాయంత్రం వరకు తిరుగుతున్నా మాకు అలసట అనిపించదు.ప్రజల్లో ఉత్సాహం చూస్తుంటే కాంగ్రెస్ తప్పక గెలుస్తుందన్న నమ్మకం మరింత పెరుగుతోంది అని నర్సింహా తెలిపారు.ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సంగం భాస్కర్ గౌడ్,సోలిపేట అనంతరెడ్డి,జల.కృష్ణ తదితర స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# యువత రాజకీయాల్లోకి రావాలి

## పీ ఆర్ పీ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్



**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్)నవంబర్ 7:** దేశ రాజకీయ ముఖచిత్రం మార్చడానికి యువత రాజకీయాల్లోకి రావాలని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి రాజకీయ చైతన్య రథయాత్రలు,మేధావులు,ఉన్నత విద్యావంతులు, సంఘ సేవకులు,యువత ప్రజారాజ్యం పార్టీలో చేరెందుకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ కృషి చేస్తుందని వివరించారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని,అలాగే గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అభివృద్ధిని విస్మరించి, అవినీతి అక్రమాలను పెంచి పోషించారన్నారు. ఇక బిజెపి మతాలను రెచ్చగొడుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని ఈ మూడు పార్టీలకు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా ప్రజా రాజ్యం పార్టీ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత నేడు రాజకీయాలను చూసి భయపడుతున్నారని, అసహ్యంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సేవాభావం కలిగిన యువత ధైర్యంగా రాజకీయాల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర స్టార్ క్యాంపెనర్, విశ్రాంత ఐఏఎస్ కూనపు రెడ్డి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల పార్టీ ఆశయాలు,సిద్ధాంతాలను మెచ్చి చాలామంది పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. 2028 నాటికి పార్టీని బలోపేతం చేసి, అవినీతి లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా రాజ్యం పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో చైతన్య రథయాత్ర నిర్వహించి ప్రజారాజ్యం పార్టీని ఆదరించండి- అవినీతి లేని తెలంగాణను నిర్మించుకోండి అనే నినాదంతో గ్రామ గ్రామానికి వెళ్తామని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో మహిళ నాయకులు విజయ రెడ్డి, ఉదయ్ సింగ్ లు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకు భూవివాదంలోని మాయలు మర్మాలు

- కబాలిగా మారిన... కిబాల పత్రాలు
- 100 కోట్ల ప్రభుత్వ ఆస్తులు కబ్జా !? ... మరి పత్రాలెక్కడ !?...


STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (, పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణ నడిరోడ్డున కొత్తబస్టాండ్ సర్కిల్ లోగల సర్వే. నం.138 లో ఉన్న 20 గుంటల భూమి సుమారు 100 కోట్ల విలువగల ప్రభుత్వ ఆస్తిని, రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులకు భిన్నంగా అక్రమంగా ఎన్నో ఏళ్లుగా కబ్జా చేయడమే కాకుండా పట్టణ అభివృద్ధికి ఆటంకంగా నిలిచి ఎన్నో ప్రమాదాలకు కారణం అయ్యి అటు ప్రభుత్వాన్ని ఇటు న్యాయస్థానాన్ని మోసం చేస్తున్న సంఘటన మాయలు మర్మాలు. ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని జగిత్యాల జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు, నాయకులు కోరుతున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను కోరడం జరిగింది. దీనికి సంబంధించి నిత్యము అనేక వార్తా పత్రికల్లో, వార్తా ఛానళ్లలో రావడం జరిగింది. దీనికిజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్పందించారు. జగిత్యాల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ నేతృత్వంలోని విచారణ కమిటీని వేశారు. మున్సిపల్ భూమి ఆక్రమణపై పూర్తి విచారణ జరిపి నివేదికను అందజేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) రాజాగౌడ్‌ను కమిటీ చైర్మన్‌గా, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, అర్బన్ తహసీల్దార్ రాంమోహన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందనను సభ్యులుగా నియమించారు. మూడు నాలుగు రోజుల వ్యవధిలో మున్సిపాలిటీకి సంబంధించిన 20 గుంటల భూమిపై సంపూర్ణ విచారణను జరిపి నివేదికను అందించాలని ఆదేశించడంతోపాటు అదనపు కలెక్టర్ , రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు.

# రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి :** శివజ్యోతి నగర్ నుంచి జీవకోనకు వెళ్లే రోడ్డును మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది శుక్రవారం ఉదయం మేసేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నాన్ని స్థానికులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంఘటన స్థలాన్ని సందర్శించారు. రోడ్డు మూసివేస్తే తాము చాలా దూరం చుట్టుకుని వెళ్లాల్సి ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తాము రోడ్డు మూసేందుకు చర్యలు చేపట్టినట్లు వర్క్ ఇన్స్పెక్టర్ కరుణ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. కోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్ళే అవకాశం ఉందా అని ఎమ్మెల్యే ఆరా తీయగా కమిషనర్ మౌర్య విదేశీ పర్యటనలో ఉన్నారని ఆమె రాగానే సాధ్యాసాధ్యాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే స్థానికులకు తెలిపారు. అయితే శివజ్యోతి నగర్ నుంచి జీవకోనకు వెళ్లేందుకు కరుమారియమ్మ గుడి రోడ్డు ఉన్నా అది ఇరుకుగా ఉందని ఎమ్మెల్యే కి ఆ మార్గాన్ని చూపించి స్థానికులు వివరించారు. నిత్యం వందలాది మంది వినియోగించే రోడ్డు ను వాడుకునేందుకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలించి న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే స్థానికులకు తెలిపారు.

# ఘనంగా వందేమాతరం వేడుకలు



- "భారతమాత" నీకు వందనం... రాయపాటి మురళి మోహన్

**నేటి సాక్షి: పాములపాడు నవంబర్ 07 :** భారతమాత" నీకు వందనం అంటూ వందేమాతరం గేయం ప్రాముఖ్యతను, అర్థాన్ని రాయపాటి మురళీమోహన్ విద్యార్థులు వివరించారు. పాములపాడు మండలంలోని పాఠశాలల్లో భారతమాత గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. వందేమాతర గీతం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చింది. సామాన్యులనూ సమరయోధులుగా మార్చిందనీ తెలిపారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పాములపాడు, లింగాల గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిజెపి జిల్లా కన్వీనర్ దామోదర్, బిజెపి మండల అధ్యక్షులు వందేమాతరం కార్యక్రమంలో పాల్గొని గేయం ప్రాముఖ్యతను, అర్థాన్ని విద్యార్థులు తెలియజేశారు. బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ... భారతమాతకు వందనం, తియ్యని నీటితో, కమ్మని పండ్లతో, చల్లని గాలులతో, పచ్చని పైరుతో విలసిల్లే భారతమాతకు వందనం, రాత్రులు తెల్లని వెన్నెలలతో పులకిస్తూ విరబూసిన చెట్లతో శోధిస్తూ స్వచ్ఛమైన నవ్వులతో, మధురమైన మాటలతో మాకు సుఖాలు కలిగిస్తూ వరాలిచ్చే భారత మాతకు వందనం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, లింగాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు మాదన్న వెంకటేశ్వర్లు ఉషేన్ సాహెబ్ రాజేష్ రామలింగమయ్య రామమూర్తి ప్రభాకర్ రమణ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నేటి సాక్షి - లక్షెట్టిపేట:(రేగుంట ప్రసాద్) నవంబర్ 07 :** మండలంలోని వెంకట్రావుపేట సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల దృశ్య శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వెంకట్రావుపేట, దౌడపల్లి, రంగపేట, చెల్లంపేట, హనుమంతుపల్లి, చందారం, కొమ్ముగూడెం, ఎల్లారం, కొత్తూరు గ్రామాలలో అంతరాయం ఉంటుంది కావున వినియోగదారులు సహకరించాలని లక్షెట్టిపేట విద్యుత్ శాఖ ఏఈ గణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీ శక్తి పీఠం శ్రీ కాళభైరవ నవరాత్రుల ఉత్సవాలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శుక్రవారం శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ కాలభైరవ స్వామి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హెూమలలో భాగముగా రెండవ రోజు 11,116 మాషచక్ర ములతో దారిద్ర్య ఋణ బాధలను తొలగించి స్వర్ణమును, సిరిసంపదలను కలిగించే శ్రీ స్వర్ణాకర్షణ భైరవ హెూమమునిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు

# 150 మీటర్ల జాతీయ పథకం తో ర్యాలీ



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** విశ్వహిందూ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ మండల అధ్యక్షులు కుంభార్ కార్ అరుణ్, ఎనగందుల రమేష్ ఆధ్వర్యంలో జాతీయ గేయం వందేమాతరానికి 150 ఏళ్ళు పూర్తయినా సందర్భంగా గొల్లపల్లి స్థానిక బస్టాండ్ వద్ద 150 మీటర్ల జాతీయ పథకం తో ర్యాలీగా వచ్చి అందరు కలిసి ఒకేసారి సామూహిక జాతీయ గీతం ఆలాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు అరుణ్ మాట్లాడుతూ దేశప్రజల హృదయాల్లో జాతీయవాదం యొక్క శాశ్వత జ్వాలను రగిలిస్తూనే ఉందని మరియు నేటికీ యువతలో ఐక్యత, దేశభక్తి మరియు నూతన శక్తికి మూలంగా ఉందని అన్నారు ఇట్టి.కార్యక్రమం లో లీడ్ ఇండియా ఆర్గనైజర్ తాడూరి శ్రీనువాసు, %ఎన్జీ% పట్టణ అధ్యక్షులు అంకం సతీష్,ఉపాధ్యాయులు రామకృష్ణ రావు, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి చౌటపెల్లి తిరుపతి'అంకం లింబాద్రి'పాత సంతోష్ అందే అజయ్, గోపు రాకేష్, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, వివిధ సంఘ నాయకులు, దుకాణదారులు, యువత, పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం



**నేటి సాక్షి, ధర్మారం (నవంబర్ 7) :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నందిమేడారం పి హెచ్ సి డాక్టర్ అనుదీప్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధి లక్షణాలను వివరించి విద్యార్థులు ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం మాలతి రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇప్ప మల్లేష్, డిస్టిక్ అడ్మిన్ సామ ఎల్లారెడ్డి, సెక్రెటరీ భూత గడ్డ రవి, రీజియన్ సెక్రటరీ తల్మాకి రవీందర్ శెట్టి, సభ్యుడు కదారి కుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
8 నవంబర్ 2025


# యువత దేశభక్తిని పెంపొందించుకోవాలి



వైద్యులు చెరుకు దీపాంజలి

**నేటిసాక్షి : జగదేవపూర్ నవంబర్ 07 :** భారతదేశ జాతీయ గీతం 'వందే మాతరం' 150 సంవత్సరాల స్మరణోత్సవాన్ని గుర్తుచేస్తూ,జగదేవ్ పూర్ మండలంలోని ఇటిక్యాల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య,, అంగన్వాడి ఉపాధ్యాయురాలు అడెపల్లి కవిత , వైద్యులు చెరుకు దీపాంజలితో పాటు విద్యార్థులు సిబ్బంది పాల్గొని వందేమాతర గీతం ఆలపించి 150 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంలో విద్యార్థులతో వినూత్నంగా 150 అంకెతో నేలపై కూర్చోబెట్టి వందేమాతరం ఆలపించి సెల్యూట్ చేపించారు. వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించిన్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు జాతీయోద్యమ మహనీయులకు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వైద్యులు దీపాంజలి మాట్లాడుతూ.. వందేమాతరం.. జాతీయ గీతం స్ఫూర్తిగా, సమైక్యతా భావంతో దేశ అభివృద్ధికి పునరంకిత మవుదామని అన్నారు. యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని దేశ రక్షణ కోసం ముందుకు సాగాలని వైద్యులు దీపాంజలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, అంగన్వాడి ఉపాధ్యాయురాలు అడెపల్లి కవిత, పిఈటి వనజ, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి ఆయా, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం



- టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు

**నేటిసాక్షి : జగదేవపూర్ నవంబర్ 07 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం యూసుఫ్ గూడ లోని ఎస్ బి హెచ్ కాలని శ్రీకృష్ణదేవరాయ నగర్, పల్లవి అపార్ట్మెంట్, వాల్మీకి దేవాలయం వివిధ బూత్ నెంబర్ 288 లో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిది భండారు శ్రీకాంత్ రావు, కప్పర భాను ప్రకాశ్ రావు గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించి పేదల సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కప్పర భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ బి అర్ ఎస్ మాయమాటలు జూబ్లిహిల్స్ ప్రజలు నమ్మే పరిస్తితి లేక కాంగ్రెస్ పై విషప్రచారాలు చేస్తున్న బి అర్ ఎస్ ను తమ నియోజగవర్గం నుండి తరిమి వేసేందుకు జూబ్లిహిల్స్ ప్రజలు ఎన్నికల డేట్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. అనంతరం మంత్రి శ్రీదర్ బాబు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ లతో కలసి ప్రచారం లో పాల్గొన్నారు.

# 150 ఏళ్ల మహోన్నత చరిత్ర జాతీయ గీతం

- 150 ఏళ్ల మహోన్నత చరిత్ర జాతీయ గీతం "వందేమాతరం"
- వీరకనెల్లూరు మోడల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు సరళ.



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్ల మహోన్నత చరిత్రను పూర్తి చేసుకున్నట్టు మోడల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు సరళ పేర్కొన్నారు. శుక్రవారం మోడల్ స్కూలు ప్రాంగణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రధాన ఉపాధ్యాయురాలు సరళ మాట్లాడుతూ 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినాన వందేమాతరం గేయాన్ని బకించంద్ర చటర్జీ రచించినట్లు ఆమె గుర్తు చేశారు. దీంతోపాటు తొలిసారిగా 'ఆనందమఠ్'లో ఈ గేయం వెలుగు చూసిందన్నారు. వందేమాతరం మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా నిలిచిందన్నారు. జాతీయ సమైక్యత,ఆత్మగౌరవాన్ని పెంపొందించుటలో వందేమాతరం గేయం ప్రాధాన్యత సంతరించుకుం దన్నారు. పైగా స్వాతంత్ర పోరాటంలో వందేమాతరం చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ జనగణ మనతో సమానంగా రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ గౌరవం ఇచ్చిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. ఉపాధ్యాయులు బాబు నాయుడు మాట్లాడుతూ ఇక వందేమాతరం గేయాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీహాఊక భారతీయ బెంగాలీ నవల రచయిత అన్నారు. బ్రిటిష్ పాలనలో ఉన్న బెంగాల్ ప్రెసిడెన్సీ (ప్రస్తుత పశ్చిమ బెంగాల్)లో 1838లో జన్మించారన్నారు. ఆధునిక భారతీయ కల్పిత సాహిత్యానికి మార్గదర్శకత్వం వహించినట్లు ఆయన చెప్పారు. దీంతోపాటు బకింగ్ చంద్ర చటర్జీ డిప్యూటీ కలెక్టర్‌గా కూడా పనిచేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి వెంకటేశులు, పి విజయ్ కుమార్, కె వినాయక, శ్రీ లత, విద్యార్థులు యం డీపెంద్ర కృష్ణ, ఎన్ జై వర్ధన్, టి ఎస్ ఉదయ్ గణేష్ నాడర్ తదితరులు పాల్గొన్నారు.

# భారతమాత నీకు వందనం

## హెల్త్ సూపర్వైజర్.. రాముడు.



**నేటి సాక్షి:జూపాడుబంగ్లా నవంబర్ 07 :** జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో భారతమాత గేయానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈరోజు భారతమాత నీకు వందనం అంటూ వందేమాతరం గేయం గురించి హెల్త్ సూపర్ వైజర్ రాముడు మాట్లాడుతూ వందేమాతరం గీతం రచించిన బంకిం చంద్ర ఛటర్జీ గురించి వివరించడం అయినది. ఈ సందర్భంగా 1875 నవంబర్ 07 తేదీన అక్షయ నవమి పర్వదినాన వందేమాతర గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ రచించినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ గేయాన్ని రచించిన ఆయన భారతీయ బెంగాలీ నవల రచయిత అన్నారు. బ్రిటీష్ పాలనలో ఉన్న బెంగాల్ ప్రెసిడెన్సీ ప్రస్తుత పచ్చిమ బెంగాల్ లో 1838 లో జన్మించారు. ఆధునిక కల్పిత సాహిత్య నికి మార్గదర్శకత్వం వహించినట్లు ఆయన తెలిపారు. దీనితో పాటు బకింగ్ చంద్ర ఛటర్జీ డిప్యూటీ. కలెక్టర్ గా కూడా పనిచేసినట్లు పేర్కొన్నారు. ఉద్యమ కారులకు, మనోబలాన్ని ఇచ్చింది. సామాన్యులను సమరయోధులుగా మార్చిందని తెలిపారు. భారతమాతకు వందనం, తియ్యని నీటితో కమ్మని పండ్లతో, చల్లని గాలులతో, పచ్చని పైరుతో విలసిల్లే భారత మాతకు వందనం, రాత్రులు తెల్లని వెన్నెలతో పులకిస్తు విరబూసిన చెట్లతో శోభిస్తూ స్వచ్ఛమైన నవ్వులతో మధురమైన మాటలతో మాకు సుఖాలు కలిగిస్తూ భారతమాతకు వందనంఅని రాముడు కొనియాడారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సిబ్బంది స్టాఫ్ సోగరాజు నర్సులు మరియు %ూ% చెంచన్న, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు



**నేటి సాక్షి .కొమరం భీం ఆసిఫాబాద్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం తన నివాసం వద్ద ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి మంజూరులో ,నిర్మాణ విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం ఉండదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బిల్లులు వస్తాయని పనులను త్వరగా ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాధవేని మల్లేష్,పార్టీ మండల అధ్యక్షుడు మాసాడె చరణ్,నాయకులు అసద్,రఫు,ఖలీం,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిని పెంపొందించిన వందేమాతరం

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వందేమాతర గీతం సామూహికాలాపన



**నేటిసాక్షి, నల్లగొండ :** పౌరులలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో వందేమాతర జాతీయ గీతం సామూహికాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వందేమాతరం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ గీతం సామూహికాలాపన



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** వందేమాతర జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం వందేమాతర జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ మరియు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో...కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో వ్యవసాయ శాఖ మండల అధికారి రూపేంద్ర మణి ఆధ్వర్యంలో వందేమాతర జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# వాట్సప్ లోనే అందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలి

అన్ని రకాల గవర్నమెంట్ సేవలు అన్ని కూడా వాట్సప్ లోనే అందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలి. ఎంపిడిఓ గోపికృష్ణ.

**నేటి సాక్షి:జూపాడుబంగ్లా తంగేడంచ నవంబర్ :** ఎంపిడిఓ గోపికృష్ణ మాట్లాడుతూ మన తంగేడంచ గ్రామంలో ప్రజలకు వాట్సప్ సేవలను గురించి చెప్పడం జరిగింది. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గవర్నమెంట్ ఇక అన్ని సేవలను మన సేల్ ఫోన్ లోనే వాట్సప్ ద్వారా పొందవచ్చు. ప్రతి ఒక్కరి మొబైల్ లో 9552300009 ఈ నంబర్ ప్రతి ఒక్కరి మొబైల్ ఈ నెంబర్ ను సేవ్ చేసుకోవాలి. ప్రజలకు ఆఫీసు లకు వెళ్ళకుండానే, వారి మొబైల్ లోన్ వాట్సప్ ద్వారా నేరుగా సేవలను పొందేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 30 / 2025 మన మిత్ర వాట్సాప్ గవర్నెన్ సేవలను ప్రారంభించడం జరిగింది. ఈ సర్వీస్ ద్వారా అప్లికేషన్ ఫామ్ నింపడం కానీ పేమెంట్ ప్రాసెస్ చేయడం కానీ సర్టిఫికెట్ డౌన్లోడ్ చేయడం కానీ సిటిజన్ సర్టిఫికెట్ కోసం ఎక్కడికి వెళ్లనక్కర్లేదు. వీటికి కేవలం ప్రజల ఒద్ద ఉన్న యాప్ ఉంటే చాలు అని ప్రజలకు పూర్తిగా వివరించడం జరిగింది.

# మైనారిటీ సమస్యలపై స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం




**నేటి సాక్షి కాగజ్నగర్ నవంబర్ 7 :** కాగజ్ నగర్ పట్టణంలో జమియతుల్ ఉలమా కాగజ్‌నగర్ ప్రతినిధి బృందం సబ్ కలెక్టర్ మరియు తహసీల్దార్ కార్యాలయాలకు మైనార్టీ సమస్యలపై మెమోరాండం సమర్పించింది. ఈ సందర్భంగా 2002 ఎస్ ఐ ఆర్ ఓటర్ల జాబితా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమాత్ ఇస్లామీ జిల్లా అధ్యక్షులు బషీరుద్దీన్, టీఆర్ఎస్ మైనార్టీ జిల్లా అధ్యక్షు లు. జకీర్ షరీఫ్, జామా మస్జిద్ అధ్యక్షు లు హాజీ, కార్యదర్శి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.ప్రతినిధులు ప్రభుత్వం మైనార్టీ సమస్యల పరిష్కారం మరియు పాత ఓటర్ల జాబితా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పాల్గొన్నారు

# గుండారం రోడ్డు నిధులు రద్దుపై గ్రామస్తుల ఆందోళన



**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుండారం గ్రామంలో పాత ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డు మరమ్మత్తుల నిధులను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రద్దు చేశారని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెజ్జంకి నుండి గుండారం మీదుగా కిష్టపూర్ వరకు సిద్దమైన రోడ్లు రద్దు కారణంగా పూర్తిగా గుంతలమయం అయ్యాయని వారు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పరిస్థితి మరింత దెబ్బతిందన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ రాజకీయ పనులకు సంబంధించి మంజూరు చేసిన నిధులను రద్దు చేయడం సమంజసం కాదని, వెంటనే ఆ రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామ ప్రజలు కలిసి స్థానిక క్యాంపు కార్యాలయం ముందు నిరసనలు, ఆందోళనలు చేపడతామని గుండారం ప్రజలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గాగిల్లాపూర్‌లో డ్రైనేజీ పనులకు శ్రీకారం

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి



**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరైన రూ.5 లక్షల విలువైన డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ పనులను బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులిక్రిష్ణ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిధులు సమర్థవంతంగా వినియోగించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామాల్లో నీటి పారుదల, శుభ్రత, రహదారులు వంటి ప్రాథమిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎర్రల రాజు, శంకర్, మాచం శ్రీను తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి

- **క్యాన్సర్ పై విజయం సాధిద్దాం :- ఎంపిడిఓ గోపికృష్ణ**



**నేటి సాక్షి:జూపాడుబంగ్లా నవంబర్ 07** :జూపాడుబంగ్లా మండలంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లోని డాక్టర్, గంగాధర్, మరియు డాక్టర్, సభ మేడం ఆధ్వర్యంలో ఈరోజు చేపట్టిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమం కు సిబ్బంది మరియు సచివాలయల సిబ్బంది హెల్త్ సెక్రటరీ లు,అందరూ కలిసి జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ క్యాన్సర్ నవంబర్ 7వ తేదీ క్యాన్సర్ దినోత్సవం గా పరిగణించారు. కాబట్టి ఈ కార్యక్రమం తంగేడంచ గ్రామం లో సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా జూపాడుబంగ్లా ఎంపిడిఓ గోపి కృష్ణ పాల్గొన్నారు.మరియు సచివాలయం సెక్రటరీ , లక్ష్మణ స్వామి మరియు ఏఎన్ఎం, శ్వేత ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో పాల్గొని కొన్ని గ్రామ ప్రజలకు కొన్ని ముఖ్య విషయాలు చెప్పడం జరిగింది.

**జూపాడుబంగ్లా ఎంపిడిఓ గోపి కృష్ణ మాట్లాడుతూ**

ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం వలన క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించే కచ్చితమైన మార్గం కానప్పటికీ, బలమైన రోగనిరోధక శక్తి, వ్యవస్థ దానితో పోరాడు సహాయపడుతుంది. ధూమపానం, సిగరెట్లు, మరియు పొగాకు అందరూ కూడా బంద్ చేయాలి . మీరు పొగాకు వాడే వారు అయితే, వెంటనే మానేయడం మీ ప్రధాన ప్రాధాన్యత గా మీ జీవన శైలి లో మార్పులు ఉండాలి అని అన్నారు . ప్రతి ఒక్కరు పండ్లు కూరగాయలు మరియు తృణధాన్యాలు, అధిక ఫైబర్ అదికంగా ఉండే ఆహారాలు తీసుకొవాలి అని ఎంపిడిఓ గోపి కృష్ణ ప్రజలకు అవగాహన కార్యక్రమం లో చెప్పడం జరిగింది. అంతేకాకుండా... హెల్త్ సూపర్వైజర్ రాముడు క్యాన్సర్ పై కొన్నిలిముఖ్యమైన విషయాలు ప్రజలకు సూచనలు ఇవ్వడం జరిగింది.

**హెల్త్ సూపర్వైజర్ రాముడు మాట్లాడుతూ,**

ఈ క్యాన్సర్ జన్యు పరమైన మార్పులు కణాల పెరుగుదల మరియు విభజన నియంత్రణ దెబ్బతీస్తాయి. ఇది క్యాన్సర్ అసాధారణ కణాలు పెరిగి క్యాన్సర్ గా మారుతాయి. పొగాకు వాడకం మద్యం సేవించడం సూర్యరశ్మి కి ఎక్కువ గా గురి కావడం, కొన్ని వైరస్ లు హార్మోన్ థెరపీ వంటివి క్యాన్సర్ ప్రమాదాన్ని ఎక్కువ చేస్తాయి. ఈ మార్పులు వంశపార్యంగా రావచ్చు. లేదా జీవనశైలి, పర్యావరణ కారకాల వల్ల కూడా ఏర్పడవచ్చుఅన్నారు.అనారోగ్యకరమైన ఆహారాలు అలవాట్లు కూడా క్యాన్సర్ కు ఒక కారణం అన్నారు. నిరంతరం దగ్గు, ఆకస్మాత్తుగా కనిపించే గడ్డ లేదా వివరించలేని బరువు తగ్గటం వంటి మార్పులను గమనించడం ముఖ్యం. శరీరంలో ఏవైనా మార్పులు గమనించ కలిగితే, వెంటనే మీ దగ్గర లోన ఉన్న వైద్యుడిని సంప్రదించాలి. క్యాన్సర్ ముందుగానే గుర్తించినపుడు చికిత్స మరింత సులభతరం అవుతుంది. అని రాముడు క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన ప్రజలకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్యకేంద్ర%శీ% సిబ్బంది, సిహెచ్ఓ, వాహబ్, మరియు, అన్నీ సచివాలయం ల హెల్త్ సెక్రటరీ లు, మరియు ఆశలు, మరియు, ఎమ్ ఎల్ హెచ్ పి లు, మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ గీతం 'వందేమాతరానికి'150 ఏళ్లు




- **ఓకే స్వరంతో వందేమాతర గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తి జ్యోతిని వెలిగించారు.**

**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి నవంబర్ 07 :** బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. వందేమాతర గీతం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వందేమాతరం గీతాన్ని ఘనంగా ఆలకించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ముప్పు కృష్ణ హాజరై కార్యాలయం సిబ్బందితో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందేమాతర గీత భారత స్వాతంత్ర ఉద్యమానికి ప్రేరణనిచ్చిన మహత్తర గీతం. ఈ గీతం మన దేశ స్వాతంత్రానికి మార్గదర్శకం. దేశం పట్ల ఉన్న భక్తి ఐక్యత త్యాగం వంటి విలువలను ప్రతిబింబించే గీతం. య-వతరం ఈ గీతం యొక్క ఆత్మను తెలుసుకోవాలి అంటూ తెలుపుకొచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, కార్యదర్శి ధర్మేందర్, అంగన్వాడీ సిబ్బంది,రేషన్ షాప్ డీలర్లు, అనూష, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ పై ఎటువంటి పిర్యాదు అందలేదు

- **ర్యాగింగ్ కు పాల్పడితే చట్టప్రకారం శిక్ష తప్పదు**
- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నేటిసాక్షి, నల్లగొండ :** జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్టు విద్యార్థుల నుండి జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఫిర్యాదు అందలేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అయినప్పటికీ ఈ విషయంపై జిల్లా యంత్రాంగం విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. తమ చర్చల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకమైన వాతావరణంలోనే మెలిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం స్థానిక సంస్థల ఇంచార్జి, మిర్యాలగూడ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, నల్గొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, హెచ్ ఓడి లు, అధ్యాపక బృందం, విద్యార్థి సంఘాల నాయకులు, మెంటర్లు, విద్యార్థులతో ఆమె విడివిడిగా చర్చించారు. మీడియాలో వచ్చిన వార్తల దృష్ట్యా నిజంగా వైద్య కళాశాలలో జరిగిన సంఘటనలను వివరించాలని ఆమె విద్యార్థులను అడిగారు. తమను ఎవరు ర్యాగింగ్ చేయ లేదని, స్నేహపూర్వక వాతావరణంలోనే తాము ఉన్నామని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులతో మాట్లాడుతూ, ర్యాగింగ్ అంశాన్ని ప్రభుత్వం చాలా కఠినంగా గా తీసుకుంటున్నదని, ఎవరైతే ర్యాగింగ్ కు పాల్పడతారో వారు చట్టరీత్యా తప్పు చేసిన వారవుతారని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా ప్రతి వైద్య కళాశాలకు మెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడైనా ర్యాగింగ్ కు పాల్పడినా, ర్యాగింగ్ రూల్స్ కు వ్యతిరేకంగా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎలాంటి రికమండేషన్లు పనిచేయవని, విలువైన జీవితాన్ని విద్యార్థులు కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏవైనా సమస్య ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడవద్దని సూచించారు .తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తారని, ఒక డాక్టర్ గా రాణించేందుకు ఎంతో కష్టపడి నీట్ రాయడంతో పాటు, 5 సంవత్సరాలు ఎంబిబిఎస్ విద్యను అభ్యసించాల్సి ఉంటుందని, సమాజంలో ఒక మంచి డాక్టర్ గా సేవలందించే విషయంపై వైద్య విద్యార్థులు దృష్టి సారించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను బాధపెట్టకుండా వారి గురించి ఆలోచించాలని ఆమె వారికి హితబోధ చేశారు. ర్యాగింగ్ వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ర్యాగింగ్ చేస్తే కళాశాల నుండి బహిష్కరణకు గురి కావడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదవుతాయని, దీనివల్ల జీవితమే నాశనం అయిపోతుందని తెలిపారు. నల్గొండ వైద్య కళాశాలపై వచ్చిన ర్యాగింగ్ అంశం తీవ్రంగా పరిగణించి సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. ఇకపై వైద్య కళాశాలలో ఆకస్మికంగా విద్యార్థుల గదులను తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదే సమయంలో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకు రావాలని, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ లేదా నల్గొండ ఆర్డిఓ కు తెలియజేయాలని సూచిస్తూ, వారి ఫోన్ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 150 ఏళ్ల వందేమాతర గీతానికి జయహో



**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి నవంబర్ 7 :** వందేమాతరం జాతీయ గీతం 150 ఏళ్ల సంబరాలను పురస్కరించుకొని నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీ ఎస్ పంతులుపల్లి పాఠశాలలో సామూహిక వందేమాతర గీతాలాపన ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, సహోపాధ్యాయులు కూనమల్ల రాజన్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, మాజీ సర్పంచులు గోనె శ్రీదేవి, ఆసం చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి డాక్టర్ రాకం విష్ణు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామపెద్దలు బైరి రమేష్, చిట్యాల ఉపేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు ఆవునూరి సుజాత, చిట్యాల కవిత, గ్రామస్థులు ఎరుకల జనార్ధన్, శంకర్, మామిండ్ల మోహన్ రెడ్డి, గుండెబోయిన సాంబయ్య, ఊరటి మల్లయ్య, ఊట్కూరి పద్మ, రాధారపు విజయ, పాఠశాల పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ బంకిమ్ చంద్రచటర్జీ 1870ల్లో రచించిన వందేమాతర గీతం భారత స్వాతంత్రోద్యమానికి ప్రేరణగా నిలిచిందని తెలిపారు. ఆ గీతం దేశ ప్రజల్లో దేశభక్తి, ఏకతా భావాన్ని నింపి స్వాతంత్రం సాధనలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. నవంబర్ 7, 1875న వ్రాయబడ్డ ఈ గీతం 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పెద్దలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్వస్వరాలతో పూర్తి నిడివి గల వందేమాతర గీతాన్ని ఆలపించారని వివరించారు.